19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం బాపట్ల

ఆదివారం 16 నవంబరు 2025 పేజీలు 8

## ఇంధన రంగంలో
# సైబర్ రక్షణ అత్యవసరం

- ఏఐ ద్వారా విద్యుత్ పంపిణీ, సరఫరా నష్టాలు తగ్గించే చర్యలు
- ఎక్కడికక్కడే విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు
- ప్రజలకు లబ్ది కలిగేలా విద్యుత్ వ్యవస్థలను తీర్చిదిద్దుతాం
- సెంటర్ ఫర్ ఎనర్జీ సైబర్ రెజిలియన్స్ సెంటర్-సిఈసిఆర్‌సి ఏర్పాటుపై ఎంఓయూలో సీఎం చంద్రబాబు
- ఇంధన భద్రత, టెక్నాలజీ వినియోగం కోసం సిఈసిఆర్‌సి ఏర్పాటుకు ఎంఓయూ కుదుర్చుకున్న ప్రభుత్వం
- సీఎం చంద్రబాబు సమక్షంలో డబ్ల్యూఈఎఫ్‌తో ట్రాన్స్‌కో జేఎండీ సూర్యసాయి ప్రవీణ్‌చంద్ కీలక ఒప్పందం
- తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తే లక్ష్యంగా పని చేస్తున్నాం: మంత్రి నారా లోకేష్







**సూర్యప్రతినిధి, ఒంగోలు**

ఇంధన భద్రత కోసం మెరుగైన రక్షణ విధానాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఇదే సమయంలో టెక్నాలజీని వినియోగించి ప్రజలకు లబ్ది కలిగేలా విద్యుత్ ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలు ఉండాలని అభిప్రాయపడ్డారు. శనివారం సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా ఇంధన భద్రత, విద్యుత్ రంగంలో అధునాతన టెక్నాలజీ వినియోగం కోసం రాష్ట్ర ప్రభుత్వం వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో ఒప్పందం కుదుర్చుకుంది. సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఏర్పాటుపై



డబ్ల్యూఈఎఫ్ ఏఐతో ప్రభుత్వం ఎంఓయూ చేసుకుంది. సీఎం చంద్రబాబు సమక్షంలో డబ్ల్యూఈఎఫ్ ప్రతినిధులతో ట్రాన్స్‌కో జేఎండీ సూర్యసాయి ప్రవీణ్‌చంద్ ఒప్పందాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ 'ఇంధన రంగంలో మిగతా 8లో




# మెప్మాలో 'అవినీతి కంపు'

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ (మెప్మా)లో అవినీతి కంపు కొడుతోంది. నకిలీ గ్రూపులను సృష్టించి కోట్ల రూపాయలు బ్యాంకుల నుంచి డబ్బులు మింగేశారు. తాము ఎలాంటి రుణం తీసుకోకుండానే కొంతమంది గ్రూపు సభ్యులకు లోన్ రికవరీ నోటీసులు వెళ్లడంతో వారంతా మెప్మా ఉన్నతాధికారులను ఆశ్రయించారు. అంతర్గత విచారణ చేపట్టిన మెప్మా అధికారులు తమ శాఖలో భారీగానే అవినీతి జరిగినట్లు గుర్తించారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ నేపథ్యంలో మెప్మాలోని పలువురు ఉద్యోగులపై వేటు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**అవినీతి జరుగుతోంది ఇలా...**

మెప్మా పరిధిలో ఒంగోలు నగరంలో సుమారు 4500 గ్రూపులు ఉన్నాయి. సుమారు 50 వేల మందికి పైగా గ్రూపు సభ్యులున్నారు. స్వయం సహాయక సంఘాలలోని మహిళలు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు తీసుకొని వివిధ రకాల వ్యాపారాలు చేయడం ద్వారా ఆర్థికంగా స్థిరత్వాన్ని చేకూర్చుకోవడం, తద్వారా వారి మిగతా 6లో

- నకిలీ గ్రూపులను సృష్టించి కోట్లాది నిధులు కాజేసిన వైనం
- అవినీతికి పాల్పడిన వారిలో రిసోర్స్ పర్సన్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు
- కొన్నిచోట్ల బ్యాంకర్ల పాత్రపైనా అనుమానాలు
- అంతర్గత విచారణ చేపట్టిన మెప్మా పిడి, ప్రభుత్వానికి నివేదిక
- లోతైన విచారణ చేపడితేనే వెలుగులోకి రానున్న ఉద్యోగులు
- అవినీతి వాస్తవమేనంటున్న మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్


## శుభ్రత పాటిద్దాం.. ఆరోగ్యంగా ఉందాం

**పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత**

**మద్దులూరులో 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర'లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు**

**ఎమ్మెల్యే బిఎన్‌తో కలిసి మొక్కలు నాటి, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన**

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ శుభ్రత పాటిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఆరోగ్యంతో పాటు ఆత్మ గౌరవంతో జీవనం సాగించవచ్చని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. శనివారం మండలంలోని మద్దులూరు గ్రామ పంచాయతీలో జరిగిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, స్థానిక శాసన సభ్యులు బిఎన్ విజయకుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ప్రతి నెలా మూడవ శనివారం జిల్లా వ్యాప్తంగా స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం మిగతా 6లో





## ముంబైలో గృహ పథకాలు అమలుపై చర్చించిన మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆధ్యయన సందర్శన కార్యక్రమంలో భాగంగా శనివారం ముంబైలో కమిటీ సభ్యులతో కలసి గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాలకు సంబందించిన పలు కేంద్ర పథకాల అమలుపై గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంట్ కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో మహారాష్ట్ర ప్రభుత్వ, రాష్ట్ర గృహ - పట్టణ వ్యవహారాల శాఖ, ఆర్థికశాఖ, ముంబై స్మార్ట్ సిటీ సి.ఈ.ఓ, ముంబై మెట్రోపాలిటన్ అభివృద్ధి అథారిటీ, మహారాష్ట్ర గృహ- ఏరియా అభివృద్ధి అథారిటీ, మిగతా 6లో

## తుపానులో ఉద్యోగుల సేవలు భేష్

**సమన్వయంతో తుపానును ఎదుర్కొన్నాం**

**ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ఉద్యోగులు అనునిత్యం సేవలు**

**జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్ రాజు**

**విపత్తు సమయంతో విశేష సేవలకు ప్రశంసాపత్రాలు అందజేత**

ఒంగోలు, మేజర్‌న్యూస్: సమగ్ర ప్రణాళిక, సమన్వయం, సమర్థ పర్యవేక్షణతో ఎలాంటి విపత్తునైనా ఎదుర్కోవచ్చని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. మొంథా తుపాను సమయంలో జిల్లా యంత్రాంగం స్పందించిన తీరే దీనికి నిదర్శనమని చెప్పారు. తుపాను సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా చురుకుగా వ్యవహరించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాల ప్రదానోత్సవం శనివారం ఒంగోలు రిమ్స్ మిగతా 8లో



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ఆనందబాబు



అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అమృతలూరు మండలానికి చెందిన 7 మంది అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకున్నారు. చికిత్స కోసం అయిన బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో తురుమెళ్ళ గ్రామంకు చెందిన కార్లపూడి చిన్నబాబురావు కు రూ 96,490 లు, వామనగుంటపాలెం గ్రామం కు చెందిన అరెమండ లక్ష్మీకాంతమ్మ కు రూ 680,045 లు,గోవాడ కు చెందిన పావులూరి రాధాకృష్ణ మూర్తి కి రూ 70,915 లు,మోపర్రు గ్రామం కు చెందిన క్రొత్తపల్లి లక్ష్మీ ప్రియ కు 55,028 లు,ప్యాపర్రు గ్రామం నివాసిమద్దాల బాసి కి రూ 20,524 లు,యలవర్రు గ్రామంకు చెందిన బెజ్జం విజయ కుమార్ కు రూ 77,000 లు,ఇంటూరు గ్రామం కు చెందిన కంభం కిరీటి చందు కు 50,700 లు.మొత్తం రూ 4,50,702 లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపంలో మాజీ మంత్రి,మరియు వేమూరు శాసనసభ్యులు ఆనంద బాబు శనివారం అందించారు.



## ఒక అడుగు ముందుకు స్వచ్ఛత వైపు

కొల్లూరు, మేజర్‌న్యూస్ : కొల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నేను,నా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తానని,నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని, ఈరోజు పరిశుభ్రత గురించి నేను వేసిన ఈ ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ,ఈరోజు నుండి నా తోటి వారికి కూడా సామూహిక పరిశుభ్రత కొరకు బహిరంగ మలమూత్ర విసర్జనను నివారించడంలోనూ మరియు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించే దిశగా ప్రయత్నిస్తానని, మన ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్య, సి హెచ్ ఓ.విజయలక్ష్మి, హెచ్. రాజ్యలక్ష్మి మరియు కొల్లూరు 1,2,3 ఆశాలు ఎం.ఎల్ హెచ్.పి, లు మరియు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



## వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: దేవాంగపురి నందు స్వర్ణ- ఆంధ్ర స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే ప్రధానోపాధ్యాయురాలు బోడవుల సుభాషిని స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చీరాల వ్యవసాయ కమిటీ డైరెక్టర్ శ్రీమతి పింజల శైలజ విద్యార్థులను ఉద్దేశించిమాట్లాడుతూ ప్రతి మూడవ శనివారం స్వచ్ఛత సేవా కార్యక్రమాలను పాఠశాల నందు నిర్వహించుకోవాలని, ఈ రోజు కార్యక్రమాల ప్రధాన ఉద్దేశం సామాజిక పరిశుభ్రత కొరకు బహిరంగ మలమూత్ర విసర్జనను నివారించడంతోనూ మరియు వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈరోజు బిర్సా ముండా జయంతి సందర్భంగా వివిధ కార్యక్రమాల్లో చక్కని ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులకు బహుమతులు అందించినారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరప్పనేని నీలిమ, పి. ప్రసన్న కుమారి, గుత్తి ఉమాదేవి, మద్దు రత్న మాణిక్యం, లక్ష్మి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రుద్రాక్షుల వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## దేశాయిపేటలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం దేశాయిపేట గ్రామ పంచాయతీలో శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ, ఎంపీడీవో రాజేష్ బాబు, మండల ఉప అభివృద్ధి అధికారి వెంకటేశ్వరరావు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గ్రామంలో పరిశుభ్రతపై అవగాహన కల్పించే ర్యాలీ నిర్వహించారు. ఇందులో మండల కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహం కనబరిచారు.అధికారులు గ్రామ పరిశుభ్రత, చెత్త నిర్వహణ ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, శుభ్రమైన పర్యావరణం కోసం అందరూ కలిసి పనిచేయాలని కోరారు.

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి: కావూరి



చీరాల రూరల్, మేజర్‌న్యూస్ : సోమవారం జరిగిన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ ను తుఫాను దెబ్బకు దెబ్బతిన్న పంటలకు పంట నమోదు తో పని లేకుండా పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వాలని కోరడమైనది అని దాని నిమిత్తము చీరాల మండల వ్యవసాయ అధికారిని నిర్మల ఎండార్స్మెంట్ లెటర్ ఇవ్వడం జరిగిందని తెలిపిన వివరాలు ప్రకారం మాకు పై నుండి పంట నమోదు చేసిన పంటలకు ఆన్లైన్ భూములకు మాత్రమే నమోదు చేయమన్నారు కనుక అసైన్మెంట్ భూములకు మాకు ఇంకా పైనుండి ఆర్డర్ రాలేదు కనుక మేము ఏమి చేయలేం ప్రభుత్వం మరేదైనా ఆర్డర్ ఇచ్చిన అప్పుడు చేస్తామని తెలియజేసారని దీనిని బట్టి అసైన్మెంట్ భూములకు నమోదు కాని భూములకు ఎటువంటి నష్టపరిహారం రాదని అర్థమవుతుందని ప్రభుత్వము ప్రజా ప్రతినిధులు దీని మీద దృష్టి పెట్టి ప్రతి ఒక్క రైతుకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నామని చీరాల వైఎస్ఆర్పిపి రైతు విభాగ అధ్యక్షులు కావూరి రమణారెడ్డి తెలిపారు. దేవ సహాయం రైతులు పాల్గొన్నారు

## రెండవ రోజుకు చేరిన గ్రంథాలయ వారోత్సవాలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని మాటూరు రామారావు శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం రెండవ రోజు పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు.ఈ పుస్తక ప్రదర్శనను ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు ఏ నరసింహారావు మరియు ప్రభుత్వ పాఠశాల డివిస్ ఉపాధ్యాయురాలు డి సంధ్యారాణి ప్రారంభించారు.ఈ పుస్తక ప్రదర్శనలో నీతి కథలు,నాయకుల జీవిత చరిత్ర,సైన్స్ టెక్నాలజీ,తెలుగు మరియు ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు,శాస్త్రవేత్తల ఆవిష్కరణ పుస్తకాలను ప్రదర్శించారు.అనంతరం ఉపాధ్యాయులు పుస్తక పఠనం యొక్క ప్రాముఖ్యతను మరియు మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులకు నీతి కథలపై వక్తృత్వ పోటీలను నిర్వహించారు.పాఠశాలల విద్యార్థులు 45 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ పాఠశాల టీచర్ ఏ శివరామ ప్రసాద్,శాఖ గ్రంథాలయ అధికారి కలపాల సుభాష్ చంద్రబోస్,పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత.. ఆరుగురు అరెస్టు



వేటపాలెం, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ పరిధిలో గంజాయి రవాణాపై పోలీసులు ముమ్మర చర్యలు కొనసాగిస్తున్నారు. వేటపాలెం పోలీస్ బృందం శనివారం నిర్వహించిన ప్రత్యేక దాడిలో ఆరుగురిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 1,250 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుంది.సీఐ శేషగిరిరావు వివరాల ప్రకారం, వేటపాలెం జబ్బార్ కాలనీలో నివసిస్తున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన ప్రభాకర్ జేనా తన స్నేహితుడు అనిల్ గౌడ్ వద్ద నుండి గంజాయిని సేకరించి పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. ఆ సమాచారంతో ఎస్సై జనార్ధన్ సిబ్బందితో కలిసి వలపల్లి-చల్లారెడ్డిపాలెం అడవి ప్రాంతంలో దాడి నిర్వహించారు.దాడిలో ప్రధాన నిందితులైన ప్రభాకర్ జేనా, అనిల్ గౌడ్‌తో పాటు గంజాయి కొనుగోలు చేస్తున్న మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన గంజాయిని స్వాధీనం చేసుకుని, నిందితులపై కేసు నమోదు చేశారు.జిల్లా ఎస్పీ ఈ ఆపరేషన్‌లో చూపిన చురుకుదనానికి సీఐ శేషగిరిరావు, ఎస్సై జనార్ధన్‌తో పాటు సిబ్బంది బాజీత్, శ్రీను, బలరామయ్య, శ్రీనివాసరెడ్డిని అభినందించారు.



## బిర్సా ముండా 151వ జయంతి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామంలోని అద్దేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బిర్సా ముండా ఒకటి ఐదు ఒకటి జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా బాలబాలికలు గిరిజన వేషధారణలో నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు.ఐదవ తరగతి విద్యార్థి బిర్సా ముండా వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బొలిశెట్టి శ్రీనివాసరావు విద్యార్థులకు వ్రాత పుస్తకాలు బహుమతిగా అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగర విజయలక్ష్మి,సహోపాధ్యాయిని నీలా సుధారాణి,కాలేపల్లి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.



## విచిత్ర వేషధారణ పోటీల్లో గర్ల్స్ హైస్కూలు విద్యార్థుల ప్రతిభ

వేటపాలెం, మేజర్‌న్యూస్: బాలల దినోత్సవం సందర్భంగా వేటపాలెం సారస్వత నికేతనం లో లలిత కళా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి విచిత్ర వేషధారణ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో స్థానిక బాలికోన్నత పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థులు బైనా. శ్రీకా రావణబ్రహ్మగా, బొడ్డు సంకేత్ కుమార్ అల్లూరి. సీతారామ రాజు గా, బి. హర్షిత సోది అమ్మాయిగా న్యాయమూర్తులను, ఆహూతులను ఆకట్టుకొని వరుసగా ప్రథమ, తృతీయ మరియు కన్సోలేషన్ బహుమతులు గెలుచుకున్నారని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఉమ్మిటి. వేణుగోపాల రావు తెలియజేశారు. వీరికి గైడ్ టీచరుగా ముంజులూరి. సునీత వ్యవహరించారు. విజేతలను పాఠశాల స్టాఫ్ సెక్రటరీ కాల్వ. సోమశేఖర్, అత్తులూరి. వెంకటసుబ్బారావు, కె. సరళదేవి, ఎల్. అంజమ్మ, ధనలక్ష్మి, ఈ. వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.



## గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

నిజాంపట్నం, మేజర్ న్యూస్: ఒక మంచి పుస్తకం ఒక మంచి స్నేహితుడితో సమానమని గ్రంథాలయాధికారిణి నాళం విజయలక్ష్మి అన్నారు. రెండవ రోజైన నిజాంపట్నం శాఖ గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయ అధికారిణి విజయలక్ష్మి ఆధ్వర్యంలో వారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## బిక్ష, అల్పాహార దాతలకు స్వాముల అభినందనలు



సీఎస్ పురం, మేజర్‌న్యూస్: సిఎస్ పురంలోని పామూరు వెళ్లే రహదారి నందు గల అయ్యప్పస్వామి పీఠంలో అయ్యప్ప,శివ,ఆంజనేయ, భవానీ మాలధారణ స్వాములకు శుక్రవారం మండలంలోని నల్లమడుగుల గ్రామానికి చెందిన కోడూరు వెంకటేశ్వర్లు శ్రీమతి సులోచన దంపతులు కుమారులు నరేంద్ర,నారాయణ బిక్షవసతి, అల్పాహారం కల్పించారు.ఈసందర్భంగా మాలధారణ స్వాములు బిక్షదాతలను పీఠం శేషవస్త్రంతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపి అయ్యప్పస్వామి సకల దేవతామూర్తుల అనుగ్రహం ఆశీర్వాదం ఉండాలన్నారు.ఈకార్యక్రమంలో భిక్షదాతల కుటుంబ సభ్యులు, మాలధారణ స్వాములు,స్థానికులు పాల్గొన్నారు.

# సచివాలయాలను తనిఖీ చేసిన డిఎల్‌డిఓ




దర్శి మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామ సచివాలయాలని డివిల్డిఓ శ్రీనివాసరెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.కనిగిరి డివిజన్ ది. ఎల్. డి. ఓ కె శ్రీనివాస రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో ఏ సుధాకర్ వెంకటాచలం పల్లి గ్రామసచివాలయం, చంద లూరు గ్రామ సచివాలయం రాజంపల్లి గ్రామ సచివాలయలు ఆకస్మిక తనిఖీ చేసి సచివాలయ సిబ్బంది హాజరు పట్టిక తనిఖీ చేశారు. హాజరు శాతం తక్కువ ఉన్న సచివాల సిబ్బందికి షోకాస్ నోటీసులు జారీ చేయవలసిందిగా ఎంపీడీవోకి సూచించారు.సచివాలయ సిబ్బందికి జి.ఎస్.డబ్ల్యూ ఎస్ సర్వేలపై తగు సూచనలు హెచ్చరికలు జారీ చేశారు. వి.ఓఎలకు, పంచాయతీ నుండి ఎల్. ఎస్. డి, జి.ఎస్ తేమ్ 05 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ మండల స్థాయి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో పీ కల్పన డిప్యూటీ ఎంపీడీవో ఏ సుధాకర్ ఏపిఎం షేక్ రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.

**మొక్కలతోనే సమాజ మనుగడ. సి.ఐ**

మొక్కలతో సమాజం మనగాడు ఆధారపడి ఉందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎక్సైజ్ సీఐ కే శ్రీనివాసరావు కోరారు. జిల్లా ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు ప్రతి నెల 3వ శనివారమును స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టాలని ఇచ్చిన ప్రభుత్వ ఆదేశాల అమలులో



భాగంగా దర్శి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ నందు స్వచ్ఛ ఆంధ్రస్వర్ణ ఆంధ్ర కార్యక్రమంను నిర్వహించారు. వ్యక్తిగత, సమాజ ఆరోగ్యం నినాదాన్ని పాటిస్తూ బహిరంగ మల విసర్జన, మూత్ర విసర్జన" వల్లకలిగే అనర్ధాలను గురించి ర్యాలీ నిర్వహిం చారు. దీనిలో భాగంగా స్టేషన్ లోని రికార్డులను, ఫర్నిచర్‌ను, ఎక్సయిజ్ స్టేషన్ ఆవరణలోనీ పరిసరాలను పరిశుభ్రం చేశారు. హరితాంధ్ర ప్రదేశ్ సాధనలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. స్టేషన్ ఆవరణలోని చెత్తను వేరు చేసి ఒక చోట చేర్చి తగలబెట్టారు.

# భైరవకోనలో హైకోర్టు న్యాయమూర్తి సుజాత ప్రత్యేకపూజలు

సిఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రం భైరవకొనలో శనివారం రాష్ట్రఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి వి.సుజాత కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా న్యాయమూర్తి ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి అధ్వర్యం లో దేవస్థానం అర్చకుల బృందం వేదమంత్రాలతో న్యాయమూర్తి సుజాత కుటుంబసభ్యులకు దేవస్థానం వరకు పూర్ణకుంభం స్వాగతం పలికారు. అనంతరం శ్రీత్రిముఖ దుర్గభర్గులేశ్వరస్వామి కాల భైరవేశ్వరస్వామి నగరేశ్వరస్వామి ఇతర శివ లింగాలను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు న్యాయమూర్తి సుజాత కుటుంబసభ్యులు



నిర్వహించారు. అనంతరం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వంశీకృష్ణారెడ్డి అధ్వర్యంలో దేవస్థానం నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు సూచనల మేరకు అర్చకుల బృందం వేదమంత్రోచ్ఛరణల మధ్య హైకోర్టు న్యాయమూర్తి సుజాత కుటుంబ సభ్యులను దేవ స్థానం శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం భైరవకొన విశిష్టత గురించి న్యాయమూర్తి అర్చకులు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి వి.సుజాత కుటుంబసభ్యులు, కనిగిరి సివిల్ కోర్టుజడ్జి, న్యాయ వాదులు, తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్, కోర్టు సిబ్బంది, ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ గుంటి మడుగు వెంకటరామరాజు, ముప్పాళ్ల విక్రంరాజు, దేవస్థానం సిబ్బంది ఉన్నారు.

# సెయింట్‌ఆన్స్‌లో ముగిసిన ఆన్‌లైన్ యఫ్.డి.పి ప్రోగ్రామ్

వేటపాలెం, మేజర్‌న్యూస్:వేటపాలెం పరిధిలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో ఈనెల 10నుండి 15వరకు నిర్వహిస్తున్న అటల్ ఆన్‌లైన్ ఎఫ్.డి.పి ప్రోగ్రామ్ ఆన్‌లైన్ లో విజయవంతముగా ముగిసినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కర స్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు తెలిపారు.ఎఐసిటిఇ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ అకాడమి వారి ఆధ్వర్యములో ఆన్‌లైన్ ఫేకల్టి డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను 10నుండి 15 వరకు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీష్‌బాబు తెలిపారు. పోర్సనిక్ సైబర్ సెక్యూరిటి, కాన్‌సెప్ట్ రీసెర్చ్, ట్రెండ్స్ అండ్ ప్రాసెస్.చాలెంజెసెస్, పాలసి అండ్ కంప్లయెన్స్ కు సంబంధించి ఫేకల్టి డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ 6రోజుల పాటు ఆన్ లైన్‌లో నిర్వహించారని తెలిపారు. ఆన్‌లైన్ శిక్షణా కార్యక్రమములో అకడమిక్, ప్రోఫెసర్లు, ఇండిస్ట్రి ప్రతినిధులు డాక్టర్ వి.నాగార్జునయాదవ్, సీనియర్ టెక్నికల్‌లీడ్, హెచ్.సి.యల్ టెక్నాలజీస్, హైదరాబాద్, బాబు సుబ్రమణ్యం, వైస్ ప్రెసిడెంట్, ఎంఫసిస్, బెంగళూరు, వినయ్ గుడిపూడి, సిగ హెల్త్ కేర్,చార్‌లోటి, యు.యస్.ఎ, నరేంద్ర బవిసెట్టి, అసోసియేట్ ప్రోఫెసర్ అండ్ హెచ్,ఒ.డి,( ఐ.ఒ.టి) రామచంద్రా ఇంజినీరింగ్ కాలేజ్, ఏలూరు, ఈశ్వర ప్రసాద్ చుండూరు, రిటైర్డ్, అసిస్టేంట్ డైరక్టర్, సెంట్రల్ ఫోర్సెనిక్ లాబొరేటరి, కాశి విశ్వనాథ్, సీనియర్ డేటా ఇంజినీర్, ఎమిరేట్స్ యన్.బి.డి, దుబాయ్, డాక్టర్ సాయి సతీష్, ఇండియన్ సర్వర్స్, విజయవాడ, జి. సురేష్ కుమార్, లీడ్, అగ్లీ కోచ్, వెల్స్ ఫార్గో, హైదరాబాద్‌లు పాల్గొని సైబర్ సెక్యూరిటి,డిజిటల్ ఫోర్సెనిక్, సైబర్ క్రైమ్ అండ్ ఇన్‌వెస్టిగేషన్, ఫోర్సెనిక్ టూల్స్ అండ్ టెక్నిక్స్, మాల్‌వేర్ ఎనాలిసిస్, బ్లాక్ చైన్ అండ్ డిజిటల్ ఐడెంటిటి, సైబర్ లాస్ అండ్ లీగల్ ఫ్రేమ్ వర్క్, చాలెంజెస్, రీసెర్చ్ డైరక్షన్స్ అండ్ కేస్ స్టడి వంటి అంశాలకు సంబంధించి ఫేకల్టికి అవగాహన కల్పించి వారికి శిక్షణ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమమునకు డాక్టర్ ఇంద్రనీల్ శ్రీరాం, ఫ్రోఫెసర్ అండ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్, డిపార్ట్‌మెంట్ అఫ్ ఐ.ఒ.టి కన్వీనరుగా, డాక్టర్ వి.వి.ప్రవీణ్‌కుమార్, (అసోసియేట్ ప్రోఫెసర్) కోకన్వీనరుగా వ్యవహరించారని డాక్టర్ సి.సుబ్బారావు, డైరక్టర్ (అక్రిడిటేషన్స్) తెలిపారు. ఈ ఆన్ లైన్ శిక్షణా క్షార్యక్రమములో వివిధ కళాశాలలకు చెందిన 170 మందికి పైగా అధ్యాపకులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీగా పాస్టర్ ఇండ్ల కోటేశ్వరరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీగా పాస్టర్ ఇండ్ల కోటేశ్వరావు నియమితులైయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, కొండేపి ఇన్‌చార్జ డా. ఆదిమూలపు సురేష్‌కు, వైఎస్ఆర్ కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి పనిచేస్తామని కోటేశ్వరరావు పేర్కొన్నారు. నూతన పదవీ చేసిన కోటేశ్వరరావుకు అభిందనలు వెల్లువెత్తాయి.

## 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవనాడి : ప్రొ. డివిఆర్ మూర్తి

ఒంగోలు,మేజర్‌న్యూస్:ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో 'స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఉపన్యాసం చేస్తూ ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వర్ణాంధ్ర కార్యక్రమం ఎంతో విశిష్టమైనదని ప్రభుత్వ కార్యాలయంలోనూ ప్రవేటు సంస్థలలోనూ స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం జరుపుటవలన ఆ సంస్థలలో పనిచేస్తున్న సిబ్బందికి మానసిక ఉల్లాసము ఉత్సాహంతో పాటు సమాజం మీద మంచి దృక్పథం ఏర్పడుతుందని వాతావరణ కాపాడుతుందని ఇది ఒక మంచి వేదిక అని ఇది ఆంధ్రప్రదేశ్ జీవనాడి అని నిరంతర ప్రక్రియని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ డాక్టర్




హరిబాబు, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ నిర్మలమణి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్, అకడా మీకు డీన్ ప్రొఫెసర్ జి.రాజమోహన్ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ జి.సోమశేఖర్, ఆక్వాకల్చర్ డిపార్ట్మెంట్ అధ్యాపక సిబ్బంది అధ్యాపకేత్ర సిబ్బంది వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్:పట్టణంలోని గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా రెండవ రోజు పుస్తక ప్రదర్శన నిర్వహించారు. గ్రంథపాలకుడు షేక్ అహ్మద్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా కనిగిరి మండల ఎంఈఓ నారాయణ రెడ్డి రిబ్బన్ కటింగ్ తో ప్రారంభించారు. ఎంఈఓ నారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులలో పఠనాశక్తి పెంపొందించుకోవాలని అందుకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. కొన్ని వేల పుస్తకాలను కనిగిరి గ్రంథాలయంలో చదువుటకు సిద్ధంగా ఉన్నాయని వాటిని ఉపయోగ పెట్టుకోవలసిన నైతిక బాధ్యత అందరిపైన ఉందని గ్రంథాలయాలను వినియోగించుకొని మీ యొక్క మేధా శక్తి పెంచుకోవాలని అన్నారు.కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు షేక్ గయాజ్‌భాష మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదవాలిరా ఎన్ని ఆటంకాలు వచ్చినా చదువు లేకపోతే ఈ భవిత పెద్ద సున్నా అంటూ ఒక మంచి గేయాన్ని పాడి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆదిత్య స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మృతి



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ప్రిన్సిపల్ పి.సద్గుణరావ్(60) శనివారం తెల్లవారు జామున అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఇదే సంవత్సరం మే నెలలో జూనియర్ కళాశాలకు నూతన ప్రిన్సిపల్ గా ఏర్పాటు చేయబడిన సద్గుణ రావు బాధ్యతలు చేపట్టి కనీసం ఆరు నెలలు కూడా గడవకముందే అనారోగ్యంతో మృతి చెందటంతో కళాశాల సిబ్బంది విద్యార్థులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గతవారం రోజుల క్రితం అనారోగ్యంగా ఉండటంతో కుటుంబ సభ్యులు విజయవాడ ఆస్పత్రిలో మెరుగైన చికిత్స కోసం వెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచినట్లు తెలియజేశారు. ప్రిన్సిపాల్ మృతదేహాన్ని విజయవాడ నుండి స్వగ్రామమైన ఒంగోలుకు తరలించినట్లు ఆదివారం నాడు అంత్యక్రియలు జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. స్థానిక ప్రిన్సిపల్ మృతి పట్ల స్థానిక ప్రజా ప్రతినిధులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, మండల ప్రజలు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## అరుణాచలం ఆలయంలో ఏఎంసీ చైర్మన్ పూజలు



పామూరు, మేజర్‌న్యూస్: తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలం ఆలయంలో శనివారం కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ ఘన భక్తితో దర్శనం నిర్వహించారు. అయ్యప్ప స్వామి మాల ధరించి స్వామిని దర్శించుకున్నారు. భక్తులు, ఆలయ అధికారులు ఆయన భక్తి నిబద్ధతను గౌరవిస్తూ ఉత్సాహపూర్వక స్వాగతం పలికారు. దేవస్థాన కమిటీ నిర్వాహకులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: 58వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు స్థానిక సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రంథాల పాలకులు బాదం విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా ఉపాధ్యాయురాలు షహనాజ్ సిఆర్ఎం టి.ఆంజనేయులు 28మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# ఐక్యమత్యానికి ప్రతీక వనసమారాధనలు



## తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము తహసిల్దార్ షేక్. సలీమా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు ఈకార్యక్రమమునకు ముఖ్య అతిథిగా శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని తహసిల్దార్ కార్యాలయఆవరణంలో ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ మొక్కలు నాటారు, ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతను తప్పకుండా పాటించాలని సూచించారు, స్వచ్ఛ ప్రతిజ్ఞ హాజరై అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, రెవిన్యూ డివిజనల్ అధికారి పి. గ్లోరియా, కమిషనర్ జి రఘునాథ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.







రేపల్లె, మేజర్‌న్యూస్: వన సమారాధనల ద్వారా ఐక్యమత్యాన్ని మరింత పెంపొందించుకోవచ్చు అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు శనివారం కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ పవిత్ర కార్తీకమాసంలో నిర్వహించే వన సమారాధనలో పాల్గొనడం అత్యంత సంతోషకరంగా ఉందని తెలిపారు వన సమారాధనలో సామాజిక సమస్యలపై చర్చించడం అభినందనీయమన్నారు దీని ద్వారా అందరితో సత్సంబంధాలు పెంచుకోవచ్చని తద్వారా సామాజిక వర్గంలోని స్థితిగతులను తెలుసుకొని ఎవరికైతే సహాయం అందించాలో వారికి అందించి సామాజిక అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఆర్థికంగా స్థిరపడిన వారు తమ గ్రామాలను అభివృద్ధిలో నడపటానికి వాటిని దత్తత తీసుకోవాలని తద్వారా గ్రామాల అభివృద్ధితో పాటు వారికి కూడా మంచి పేరు ప్రతిష్టలు వస్తాయని తెలిపారు గ్రామాలలో పట్టణాలలో మంచి ప్రతిభ ఉండి ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆర్థిక స్తోమత లేని వారికి ఆర్థికంగా సహాయం అందిస్తే వారు ఉన్నత విద్యను అభ్యసించి మీరు చేసిన మంచిని జీవితాంతం గుర్తుంచుకుంటారని తెలిపారు అందరూ ఒక చోట కలిసి కష్టసుఖాలను తెలుసుకునేందుకు వన సమారాధన ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జున రావు, పరిటాల యవసేన అధ్యక్షులు దండమూడి ధరణి కుమార్, కాకతీయ కల్చర్ అసోసియేషన్ సభ్యులు యార్లగడ్డ సాంబశివరావు, గుళ్లపల్లి శ్రీనివాసరావు, తలశిల శ్రీనివాసరావు, కనగాల మధుసూదన్, గుమ్మడి శివ, రావి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.





## వ్యక్తిగత పరిశుభ్రత ద్వారా మంచి ఆరోగ్యం: ఎమ్మెల్యే

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో మాట్లాడుతూ, పరిశుభ్రత వ్యక్తిగత, కుటుంబ, సమాజ ఆరోగ్యానికి పునాది అని పేర్కొంటూ, చిన్న వయసులోనే శుభ్రత అలవాట్లు పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరిశుభ్రతపై ప్రత్యేక డెమో ఇవ్వడం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. నీటి సంరక్షణ, వ్యక్తిగత హైజీన్ మొదలైన అంశాలను విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించి వివరించారు. అంతేకాక, ప్రతి ఒక్కరు పరిసర ప్రాంతాలు , పాఠశాలలు, శుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ముఖ్యమని ఎమ్మెల్యే అన్నారు. భవిష్యత్తు పౌరులైన విద్యార్థులు పరిశుభ్రతపై సృజనాత్మక భావన కలిగి, శుభ్రత రక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ,ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి ,మున్సిపల్ కమీషనర్ పి కృష్ణ మోహన్ రెడ్డి ,డిఎల్డివో శ్రీనివాసులురెడ్డి ,పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ,యువత అధ్యక్షులు అచ్చాల రవి ,దొడ్డా సురేష్ ,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకటరెడ్డి ,ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఐవి నారాయణ ,ఎమ్ రమేష్ బాబు ,పలు శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అభివృద్ధి దిశగా పనిచేయాలి: ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: ఎల్ ఎస్ డి జి ఎస్ శిక్షణ కు హాజరైన అందరు గ్రామాల సమగ్ర అభివృద్ధి, కీలక రంగాల పై లోతైనా అధ్యాయనం చేసే దిశగా కృషి చేయాలనీ ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ పై ఆర్ జి ఎస్ ఏ వార్షిక కార్యాచరణ ప్రణాళిక 2025%–%26లో భాగంగా మండలస్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన కొండయ్య మాట్లాడుతూ పేదరిక నిర్మూలన, ఆరోగ్యం, శిశు సంక్షేమం, తాగునీటి నిర్వహణ, పర్యావరణ సుస్థిరత, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సామాజిక న్యాయం, మంచి పాలన, లింగ సమ్మేళనం వంటి అంశాలు స్థానికీకరించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు ప్రధానమైనవని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయమ్మ, ఐకేపీ ఎపిఎం మధుసుదన్ రావు పలువురు మండల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గవర్నర్ పర్యటన నేపథ్యంలో భద్రతను పరిశీలించిన ఎస్పీ



సూర్య ప్రతినిధి బాపట్ల : నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కుమారుని వివాహ రిసెప్షన్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ఎస్. అబ్దుల్ నజీర్ ఆదివారం విచ్చేయునున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీబి. ఉమామహేశ్వర్ శనివారం కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించి, భద్రతా ఏర్పాట్లను ఎమ్మెల్యేతో కలిసి స్వయంగా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు తెలిపారు. గవర్నర్ గారి కాన్వాయ్ వచ్చు మార్గాన్ని, తిరిగి వెళ్ళు మార్గాన్ని, రిసెప్షన్ వేదికను, పార్కింగ్ ప్రదేశాలను, బస చేసే ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. రిసెప్షన్‌కు వచ్చే వారిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. విఐపీ కాన్వాయ్ వచ్చు సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రతా పరంగా తీసుకోవలసిన పలు ముందస్తు చర్యల గురించి పోలీసు అధికారులు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు, బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు, బాపట్ల ఆర్డీవో గ్లోరియా, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ జి. నారాయణ, అడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దీన్, బాపట్ల రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి తెప్పోత్సవం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా, తర్లుపాడు గ్రామంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి తెప్పోత్సవం తర్లుపాడు పెద్ద చెరువులోఅత్యంతవైభవోపేతంగా, కన్నుల పండువగా జరిగింది. ఈ ఉత్సవాన్ని ఆలయధర్మకర్తజవ్వాజి విజయ భాస్కర రావు,ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలుతెప్పోత్సవాన్నిపురస్కరించుకుని ఆలయ అర్చకులు కారంపూడిసాయి,మోహన్,కారంపూడి రమణ, చార్యులు ఉదయం నుంచేస్వామివారికిప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూ ర్తులను శోభా యాత్రగాచెరువుకట్టవద్దకుతీసుకువచ్చారు. తెప్ప నిర్మాణం, దిగ్విజయంగా కార్యక్రమంస్వామి వారితెప్ప నిర్మాణం బాధ్యతను తర్లుపాడులోని బిసి కాలనీ వాసులు భక్తి శ్రద్ధలతో చేపట్టి కార్యక్రమం దిగ్విజయం కావడంలో కీలక పాత్ర పోషించారు. విద్యుత్దీపాలు, పుష్పాలతో అలం కరించిన తెప్పపైస్వామి,అమ్మవార్లను కొలువు దీర్చిచెరువులో మూడు సార్లు ప్రదక్షిణచేయించారు. ఈఅద్భుత దృశ్యాన్ని తిలకించేందుకువేలాదిగా భక్తులు తరలిరావడంతో కళకళలాడింది.

**పటిష్టమైన బందోబస్తు..:** భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాపోలీసులుపటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. దర్శిడీఎస్పీ లక్ష్మీనా రాయణ, పర్యవేక్షణలో పొదిలి సీఐరాజేష్,తర్లుపాడు ఎస్ఐబ్రాహ్మ నాయుడు, ఆధ్వర్యంలో పోలీసులు చెరువు కట్ట వద్ద భద్రతను పర్యవేక్షించారు. అల్పాహారం పంపిణీతెప్పో త్సవ కార్యక్రమం అనంతరం విచ్చేసిన భక్తులందరికీ ఆలయ కమిటీ మరియు గ్రామ పెద్దలఆధ్వర్యంలోఅల్పాహారంఏర్పాటుచేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, మహి ళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికృపకు పాత్రులయ్యారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా టిడిపి : ఎమ్మెల్యే



చీరాల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు వారి కుటుంబాలకు అన్ని వెళ్లాలా అండగా ఉండి కష్ట కాలంలో వారిని ఆదుకుంటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తుంది అని ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య అన్నారు. ఇటీవల చీరాల మున్సిపాలిటీ 17వ వార్డు పరిధిలో రోడ్ యాక్సిడెంట్‌లో మరణించిన టీడీపీ కార్యకర్త లంకోతుల నరసింహారావు ( 50) కుటుంబాన్ని శనివారం చీరాల శాసనసభ్యులు మాలకొండయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటంకు పూలలు వేసి నివాళులు అర్పించారు. మంత్రి, టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో ఏర్పాటు చేసిన కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి, నరసింహారావు భార్య నాగేశ్వరమ్మ లంకోతులకు రూ. 5 లక్షల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కార్యకర్తలే పార్టీ బలం అని ఎమ్మెల్యే మాలకొండయ్య పేర్కొన్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఎమ్మెల్యే ఉగ్ర ఆకస్మిక తనిఖీ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలోని కస్తూరిబాగాంధీ పాఠశాలను శనివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల సిబ్బందితో మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు కొరతఉంటే మాదృష్టికి తీసుకురావాలని అలాగే పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని పాఠశాలలో వసతులు కురవగా ఉన్న మా దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే విద్యార్థినిలతో మాట్లాడుతూ అందరూ బాగా కష్టపడి చదవాలి మంచి ప్రయోజకులు కావాల న్నారు. ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు ఉపయోగించుకోవాలని తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలన్నారు. పాఠశాలలో నాణ్యమైన భోజనం లేకపోతే మీరు ఇంటికి వెళ్ళినప్పుడు ఆన్లైన్లో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఫోన్‌నెంబర్ అందుబాటులో ఉంది సమస్యలను ఫోన్లో మెసేజ్ ద్వారా తెలియజేయగలరన్నారు. అనంతరం పరీక్షలు పూర్తి అయిన వెంటనే భైరవకోన మిట్టపాలెం నారాయణస్వామి కనిగిరి ప్రభుత్వ వైద్యశాలను సందర్శించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు తెలియజేశారు. మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్మ తిరుపతిరెడ్డి క్లస్టర్ ఇంచార్జి గాయం తిరుపతిరెడ్డి గంటా శ్రీనివాసరెడ్డి (బెంగళూరు) ప్రధానకార్యదర్శి మురార నరసయ్య ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి సొసైటీ ప్రెసిడెంట్ కుందూరు నారాయణరెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు సానికొమ్ము విజయ భాస్కర్‌రెడ్డి సుమిత్ర తిరుపతిరెడ్డి చీకటి వెంకట సుబ్బయ్య పెంచికల రామకృష్ణ ఉపాధ్యాయునీలు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## వ్యక్తిగత, సామూహిక శుభ్రతతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యం

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండలంలో శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, సామూహిక పరిశుభ్రతను పాటించారు. కార్యాలయంలోని మరుగుదొడ్లను శుభ్రపరచి ప్రాంగణంలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. తినే ముందు చేతులు పరిశుభ్రత చేసుకోవడంపై ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించడం జరిగింది. స్వచ్ఛత ప్రతిజ్ఞను చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవికుమార్ మాట్లాడుతూ సింగిల్ యూస్ డిస్పోజల్ వ్యర్థాలను ప్లాస్టిక్ వినియోగం సాధ్యమైనంతవరకు నిషేధించాలని కోరారు. రోజురోజుకు గ్రామాల్లో ఉత్పత్తి అవుతున్న చెత్తగురించి ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, ఏపీఓ, ఎంఆర్సి, ఏఈ, హౌసింగ్, ఎన్‌జి పాడు పంచాయతీ కార్యదర్శి, మండల పరిషత్తు కార్యాలయ సిబ్బంది స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ సంఘ సహాయకులు, ఇంజినీరింగ్ కన్సల్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్స్ ఫీల్డ్ అసిస్టెంట్స్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇమామ్, మౌజన్‌ల గౌరవ వేతనం రూ. 90 కోట్లు విడుదలపై హర్షం

### టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ హనీఫ్ ఖాన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ముస్లింల సంక్షేమం కోసం, వారి హక్కుల కోసం, వారి రక్షణ కోసం అన్నివేళలా వారికి అండగా ఉంటూ వారి అభివృద్ధి కోసం పాటుపడుతుందని, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఇమామ్ మౌజన్‌ల గౌరవ వేతనాలకు సంబంధించిన 90 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసి మరో మారు రుజువు చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పఠాన్ హనీఫ్ పేర్కొన్నారు. శనివారం పత్రిక ప్రకటనను విడుదల చేశారు. నవంబర్ 11వ తేదీన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి పురస్కరించుకొని మైనారిటీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనాలను కోసం రూ. 90 కొట్లు నిధులు విడుదల చేస్తూ జీవో జారీ చేసిందని తెలిపారు. ముస్లిం మైనార్టీల కోసం కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి మైనారిటీల పక్షపాతి అని నిరూపించుకుంటుందని అన్నారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావుకి ముస్లిం మైనారిటీల తరపున హనీఫ్ ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులు విడుదల కావడానికి కృషి చేసిన రాష్ట్ర మైనార్టీ సలహాదారులు ఎంఎ షరీఫ్‌కి, మౌలానా ముస్తాక్ అహ్మద్‌కి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అజీజ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## కలెక్టర్ చేతుల మీద ప్రశంసాపత్రం అందుకున్న ఎమ్మార్వో జితేంద్ర కుమార్

బేస్తవారిపేట మేజర్‌న్యూస్: బేస్తవారిపేట మండలంలో ఇటీవల మెంతా తుఫాన్ సమయంలో మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ ప్రజలను వేస్తూ వారిపేట ఎమ్మార్వో ఏ జితేంద్రకుమార్ తన తోటి సిబ్బందితో అహర్నిశలు పనిచేశారు, అప్రమత్తం చేయుటలో, మెంతా తుఫాను వలన మండలంలోని గ్రామాలలో సహాయక చర్యలలో చురుగ్గా పాల్గొన్నారు, జిల్లా కలెక్టర్ రాజబాబు గుర్తించి ఆయన చేతుల మీద ప్రశంసాపత్రాన్ని తహసిల్దార్ ఏ జితేంద్ర కుమార్ కు అందజేశారు. మండలంలో బేస్తవారిపేట మండలంలో బేసవారిపేట గ్రామ రెవెన్యూ అధికారి సిహెచ్ చెన్నమ్మకి, నెకునాంబాదు గ్రామ రెవెన్యూ సహాయకుడు షేక్ మౌలాలి కూడా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్‌కు సైక్లోన్ ఫైటర్ ప్రశంస పత్రం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: కొత్తపట్నం ఎస్సైవేముల సుధాకర్‌కు శనివారం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు చేతుల మీదుగా సైక్లోన్ ఫైటర్ ప్రశంసపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైక్లోన్‌ను సమర్ధవంతంగా ఎదుర్కొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తుఫాను దీటుగా ఎదుర్కొన్నందుకు ఈ ప్రశంస పత్రమును ఇచ్చినట్లు కొత్తపట్నం ఎస్సై మేము సుధాకర్ విలేకరులకు తెలియజేశారు. ఈ ప్రశంస పత్రం రావడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. జిల్లా, మండల అధికారుల ఆదేశాలు మేరకు ప్రతి సందర్భాన్ని పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ ప్రశంస పత్రం తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు ఇలాంటి సైక్లోన్‌ను సమర్ధవంతంగా ఎదుర్కొన్నందుకు గర్వంగా ఉందని తెలిపారు. మాకు సహకరించిన పోలీసు సిబ్బంది, మండల ప్రజలకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీగిరి శ్రీవారికి మేల్ చాట్ వస్త్రాల సమర్పణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఒంగోలుకు చెందిన పులిపాక వెంకట చలపతి.. విజయ కుమారి, వెంకట సాయి చైతన్య మేల్ చాట్ వస్త్రాలను సమర్పించారు. ఆలయ అర్చకులు వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం చేయడంతో పాటు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మేల్ చాట్ వస్త్రాలను సమర్పించిన పులిపాక వెంకట చలపతి కుటుంబ సభ్యులను శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సీవి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు అభినందించారు.

## ఎరువుల దుకాణాలపై నిరంతర నిఘా



తాళ్ళూరు మేజర్‌న్యూస్: రైతులకు ఎప్పటికప్పుడు నాణ్య మైన ఎరువులు అందుతూ ఉండాలి. అన్ని రకాల ఎరువులు నాణ్యతా ప్రమాణాలు కలిగి ఉండాలని, అందుకై ప్రతి సీజన్లో తనిఖీలు, నిరంతరం చేస్తామని, క్వాలీ టీ కంట్రోల్ అధికారి బి.ప్రసాదరావు తెలిపారు. తూర్పు గంగవరంలోని మన గ్రామర్ సెంటర్ నందు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి 14-35-14, 20-20-0-13 ఎరువులను పరీక్షల నిమిత్తం ఈ శాంపిళ్ళను రీజినల్ కోడిల్ సెంటర్ తిరుపతికి పంపించడం జరిగిందని ఏవో తెలిపారు.

# కదంతొక్కిన కార్మిక లోకం

### ఒంగోలులో ఘనంగా సిఐటియు 15వ రాష్ట్ర మహా సభలు

### నగరంలో ర్యాలీ, కళా ప్రదర్శనలు, బహిరంగ సభ

### సభలో ఎమ్మెల్సీ గోపిమూర్తి, రాష్ట్ర నేతలు పిలుపు







ఒంగోలు, మేజర్‌న్యూస్: సమరశీల పోరాటం ద్వారానే సమస్యల పరిష్కారం దొరుకుతుందని, కార్మికుల జీవితాలు మారాలంటే ప్రజా పోరాటాలు తప్పవని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. శనివారం ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) 15వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ప్రకాశం జిల్లా ఒంగోలు కొత్తమార్కెట్ సెంటర్ వద్ద జరిగిన బహిరంగ సభలో పలువురు నేతలు పాల్గొన్నారు. సంఘ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణం అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఎమ్మెల్సీ గోపిమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినప్పటికి ఉద్యోగ, కార్మిక, కర్షకుల జీవితాల్లో మార్పులు రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వెట్టి చాకిరీ నుంచి విముక్తి పొందాలని, కనీస వేతనం అమలు చేయాలనీ, తమ సేవలు ప్రభుత్వం గుర్తించి రెగ్యులర్ చేయాలని కార్మికులు కోరుకుం టుంటే ఈ ప్రభుత్వాలకు వీటి అమలుకు చేతులు రావడం లేదని దుయ్యబట్టారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు, మున్సిపల్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మున్సిపల్ ఫెడరేషన్ జిల్లా గౌరవఅధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, సిఐటియుజిల్లా ప్రధానకార్యదర్శి యం.రమేష్‌లు మాట్లాడారు. సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు, శ్రామిక మహిళా జిల్లాకన్వీనర్ పికల్పన,సంఘ ఉపాధ్యక్షులు కె.సామ్రాజ్యం, టి నూకరాజు, పి.వెంకటరెడ్డి, ఎన్.వై.నాయుడు, కార్యదర్శులు వరికూటి రాజు, బి.ముత్యాలరావు, కె.పెంచలనరసయ్య, ఎస్ జ్యోతి బసుసిఐటియు ఒంగోలు నగర కన్వీనర్ టి మహేష్, మున్సిపల్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని శనివారం నాడు ప్రకాశం జిల్లాఒంగోలులో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి 26 జిల్లాలకు చెందిన మున్సిపల్ కార్మిక సంఘ నేతలు, కార్మికులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. మహాసభల సూచకంగా 15 జెండాలు చేతపట్టిన మహిళా కార్యకర్తలు అగ్రభాగాన కదలి రాగా రాష్ట్ర నలుమూలలకు చెందిన వివిధ సంస్కృతులను ప్రదర్శిస్తూ కళాకారుల ప్రదర్శనలతో ర్యాలీ సాగింది. కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

సూర్య www.suryaa.com



## మెప్మాలో అవినీతి 'కంపు'

**మొదటి పేజీ తరువాయి** కుటుంబాలను ఉన్నతస్థాయిలో నిలబెట్టుకునేలా తీర్చిదిద్దడం మెప్మా ఉద్దేశ్యం. ఈ లక్ష్యాన్ని పక్కన పెట్టిన మెప్మా పరిధిలో పనిచేస్తున్న కొంతమంది రిసోర్స్ పర్సన్లు, కమ్యూనిటి ఆర్గనైజర్లు వారి ఆర్థిక ఎదుగుదలకు బాటలు వేసుకున్నారు. నకిలీ గ్రూపులను తయారు చేసి వారి పేరు మీద కోట్ల రూపాయలు బ్యాంకుల నుంచి కొల్లగొట్టారు. ఫోర్జరీ సంతకాలతో బ్యాంకులను బురిడి కొట్టించి కోట్లాది నిధులు మింగేశారు. గత ప్రభుత్వ హయంలో పెద్ద ఎత్తున నకిలీ గ్రూపులు తయారు చేసి వాటి మీద వందల కోట్లు కాజేశారనే విమర్శలున్నాయి.

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు 1662 గ్రూపులకు బ్యాంకుల నుంచి లోన్లు మంజూరు చేశారు. వీటిలోనూ భారీగానే అవినీతి జరిగిందని మెప్మా ఉన్నతాధికారులకు సమాచారం అందింది. అవినీతికి అలవాటు పడ్డ మెప్మా సిబ్బందే ఈ గ్రూపులకు లోన్లు ఇప్పించడంలో క్రియాశీలకంగా వ్యవహరించి డబ్బులు కాజేశారని తెలిసింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం దాదాపు రూ.20 కోట్లకు పైగానే ఇటీవల కాలంలో అవినీతి జరిగిందని సమాచారం.

**అంతా ఆఫ్‌లైన్ కావడంతో దోపిడీ**

బ్యాంకుల నుంచి గ్రూపులకు ఇచ్చే రుణాలు ఆన్‌లైన్ చేయకుండా అంతా ఆఫ్‌లైన్‌లో జరగడంతో ఈ భారీ స్కాం జరిగినట్లు మెప్మా ఉన్నతాధికారులు గుర్తించారు. ఇక మీదట బ్యాంకుల నుంచి ఇచ్చే రుణాలు, సభ్యుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు నగరంలోని అన్ని బ్యాంకులకు మెప్మా నుంచి నిర్దిష్ట సమాచారం పంపారు. ప్రత్యేకంగా రూపొందించిన మెప్మా వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసిన తరువాతనే లోన్లు మంజూరు చేయాలని అన్ని బ్యాంకులకు నోటీసులు పంపారు. ఆఫ్‌లైన్‌లో లోన్లు మంజూరు చేయడంతో మొత్తం ఏ బ్యాంకు పరిధిలో ఎన్ని గ్రూపులకు లోన్లు ఇచ్చారనే సమాచారం కూడా మెప్మాలో నిర్దిష్టంగా నమోదు కాకపోవడం విశేషం. ఇదే క్రమంలో బ్యాంకర్లు కూడా లోన్లు మంజూరు విషయంలో పారదర్శకంగా వ్యవహరించలేదనే విమర్శలు ఉన్నాయి. మొత్తం అవినీతిలో బ్యాంకర్ల పాత్ర ఏ మేరకు ఉందన్న కోణంలో కూడా లోతైన విచారణ జరిపితే విషయం తేటతెల్లమవుతోంది.

**సవాల్‌గా రికవరీ వ్యవహారం**

నకిలీ గ్రూపులను సృష్టించి బ్యాంకుల నుంచి కొల్లగొట్టిన డబ్బును రికవరీ చేయడం అటు బ్యాంకర్లకు ఇటు మెప్మా అధికారులకు సవాల్‌గా మారింది. ఏ బ్యాంకుల పరిధిలో ఏ గ్రూపు రుణాలు ఇచ్చారో తెలపాలని మెప్మా నుంచి బ్యాంకులను కోరగా కొన్ని బ్యాంకుల నుంచి స్పందన నామమాత్రంగా ఉందని అధికారులు చెబుతున్నారు. ఈక్రమంలో రెవెన్యూ రికవరీ యాక్ట్ (ఆర్ఆర్ యాక్ట్) ప్రకారం డబ్బులు రికవరీ చేయడం అధికారులకు పెద్ద తలనొప్పిగా మారింది. ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం డబ్బులు రికవరీ కాని పక్షంలో క్రిమినల్ కేసులు పెట్టి బాధ్యులపై చర్యలు తీసుకునే దిశగా మెప్మా ఉన్నతాధికారులు ఆలోచన చేస్తున్నారు. గ్రూపు సభ్యుల సంతకాలను ఫోర్జరీ చేసి రుణాలు పొందారనే దానిమీద క్రిమినల్ కేసులు పెడితే మెప్మాలోని అవినీతి ఉద్యోగులు చాలా మంది కటకటాల పాలవడం ఖాయం.

**మహిళా మార్ట్‌లోనూ మాయాజాలం**

గత వైసిపి ప్రభుత్వ హయాంలో డ్వాక్రా గ్రూపు సభ్యుల ద్వారా ఒంగోలు నగరంలో జగనన్న మహిళా మార్ట్ ఏర్పాటు చేశారు. ఇందుకోసం ఒక్కో సభ్యురాలి నుంచి రూ.150 కార్పస్ ఫండ్ వసూలు చేశారు. దాదాపు రూ.50 లక్షల నిధితో ప్రారంభమైన మహిళా మార్ట్ ప్రారంభించిన కొద్ది నెలలకే మూతపడింది. నష్టాల కారణంగా మహిళా మార్ట్ మూతపడిందని పైకి చెబుతున్నా వాస్తవానికి ఈ మహిళా మార్ట్‌లోనూ పెద్ద ఎత్తున అవినీతి మాయాజాలం జరిగిందని సమాచారం.

**బాధ్యులను గుర్తిస్తున్నాం: శ్రీహరి, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్**

మెప్మాలో జరుగుతున్న అవినీతిపై మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్‌ను 'సూర్యప్రతినిధి' సంప్రదించగా మెప్మాలో జరిగిన అవినీతి వాస్తవమేనని ఆయన అంగీకరించారు. దీనిపై విచారణ కూడా చేపట్టినట్లు పేర్కొన్నారు. బాధ్యులను గుర్తించే పని మొదలైందని, పెద్ద మొత్తంలో అవినీతి జరిగినట్లు తమ దృష్టికి రావడంతో లోతైన విచారణ అవసరమని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని చెప్పారు. ఇకమీదట ఇచ్చే బ్యాంకు రుణాలన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, గ్రూపు సభ్యుల వివరాలు మెప్మా ప్రత్యేక వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ చేసిన తరువాతే రుణాలివ్వాలని బ్యాంకులకు నోటీసులు పంపామని చెప్పారు. విచారణ పూర్తయిన తరువాత బాధ్యులపై చర్యలు ఉంటాయని తెలియజేశారు.

## ముంబైలో గృహ పథకాలు అమలుపై చర్చించిన మాగుంట

**మొదటి పేజీ తరువాయి** మురికివాడల పునరావాస అథారిటీ, ముంబై మెట్రో రైల్ కార్పొరేషన్, హడ్కో, బరోడా–మహారాష్ట్ర –స్టేట్ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో మహారాష్ట్రలో అమృత్, స్వచ్ఛ భారత్ మిషన్, పి.ఎం. ఆవాస్ యోజన, పి.ఎం. ఎస్.వి.నిధి, నుడమ్, పి.ఎం.ఈబస్ సేవ తదితర పథకాల పురోగతి గురించి, ముంబై నగరంలో బిసిసిని పనితీరు గురించి, మురికివాడల అభివృద్ధి – పునరావాస కార్యక్రమాల గురించి, ముంబై మునిసిపల్ కార్పొరేషన్ మానవ వనరుల సామర్థ్యం – ఆదాయ సమీకరణ – బడ్జెట్ నిర్వహణ గురించి, ముంబై మెట్రో పురోగతి గురించి, ముంబైలో జీవన నాణ్యతా ప్రమాణాన్ని మెరుగుపరచడం గురించి, హడ్కో తదితర సంస్థల పనితీరు గురించి చర్చలు జరిపారు. ఈ చర్చలలో ప్రతినిధులు కోరిన సదుపాయాలు, చేసిన సూచనలను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలియజేసినట్లు మాగుంట కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి తెలియజేశారు.

# ఎన్డీఏ విజయంపై కూటమిశ్రేణుల సంబరాలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బీహార్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ మిత్రపక్షాలు ఘనవిజయం సాధించడంపై శనివారం మండల కేంద్రమైన సిఎస్‌పురంలో బిజెపి శ్రేణులు మిఠాయిలు పంచుకుని బాణసంచా కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బిజెపి నాయకులు కొండిశెట్టి వెంకట రమణయ్య, ఇండ్ల సత్యం పలువురు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశాభివృద్ధికి చేస్తున్న కృషికి దేశప్రజలు ఎన్డీఏ కూటమిపై ప్రజలకు పూర్తివిశ్వాసం ఉన్నారని అందుకు నిదర్శనం ఎన్నికల్లో ఘనవిజయం సాధించడమని భావితరాలకు ఆదర్శం నరేంద్రమోడీ సుపరిపాలన అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండిశెట్టి వెంకట రమణయ్య, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు ఇండ్ల వెంకటసత్యం, మండల బిజెపి కన్వీనర్ పాశం రామకృష్ణ, పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# శుభ్రత పాటిద్దాం.. ఆరోగ్యంగా ఉందాం








**మొదటి పేజీ తరువాయి** ఆసుపత్రి ఆడిటోరియంలో జరిగింది. కలెక్టర్‌తో పాటు ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విపత్తుల సమయంలో ఎదురైన పరిస్థితులను, అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ తుఫాను సమయంలో ప్రభుత్వ ఉద్యోగులందరూ పూర్తిస్థాయి సామర్థ్యం మేరకు పనిచేయటం వలన జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని చెప్పారు. 'ప్రజల నుంచి ప్రశంసలు పొందడంతో పాటు మీ బిడ్డలకు కూడా స్ఫూర్తిగా నిలిచారు. ఇదే స్ఫూర్తిని ఇకముందు కూడా విధుల నిర్వహణలో చూపి ఇతరులకు మార్గదర్శకంగా నిలవాలి' అని పిలుపునిచ్చారు. ఎస్పీ హర్షకుమార్ మాట్లాడుతూ పోలీసు, రెవెన్యూ విభాగాల మధ్య మంచి సమన్వయం ఉండటం వలన క్షేత్రస్థాయి ఉద్యోగులు సకాలంలో స్పందించి పరిస్థితిని త్వరగా చక్కదిద్దినట్లు చెప్పారు. ముఖ్యంగా కొండేపిలో ఎస్పైప చురుకుగా వ్యవహరించి 121 మంది పొగాకు కూలీలను ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందం సహాయంతో సురక్షితంగా తరలించడాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. విపత్తుల సమయంలో అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ కార్యక్రమం ఏర్పాటుచేయటం సంతోషకరమన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, డిఆర్ఓ బి.చిన ఓబులేసులు మాట్లాడారు. అనంతరం జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్డీవోలతో పాటు జిల్లా, డివిజన్, మండల, గ్రామస్థాయిలో విశిష్ట సేవలు అందించిన అధికారులకు, సిబ్బందిని కలెక్టర్, ఎస్పీ సన్మానించి ప్రశంసాపత్రాలు అందించారు. పలువురు జిల్లా స్థాయి అధికారులు, తహసిల్దార్లు కూడా తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# ప్రభుత్వ ఉద్యోగులకు 30శాతం ఐఆర్ వెంటనే ప్రకటించాలి

**బిటిఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పర్రె వెంకట్రావు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: బహుజన టీచర్స్ అసోసియేషన్ ఒంగోలు డివిజన్ సమావేశం శనివారం జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి డివిజన్ అధ్యక్షులు పల్లె తిరుపతి స్వామి అధ్యక్షత వహించారు. సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పర్రె వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులకు 30శాతం ఐఆర్ వెంటనే ప్రకటించాలని వెంటనే పిఆర్సీ కమిషన్ నియమించాలని గత నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్ డిఏ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో రాష్ట్ర నాయకులు పారాబత్తిన జాలరామయ్య, ఒంగోలు నగరశాఖ అధ్యక్షులు నూకతోటి కుమారస్వామి, జిల్లా నాయకులు కొండమూరి కొండల రాయుడు, పల్లె కృష్ణ మూర్తి పాల్గొని ప్రసంగించారు.



## ఘనంగా జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమం

పొదిలి, మేజర్‌న్యూస్: జన జాతీయ గౌరవ దివ స్ కార్యక్రమం శనివారం స్థానిక బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీమతి బెల్లంకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ భారతదేశ ఆదివాసీ స్వాతంత్ర పోరాటంలో అద్భుతమైన చరిత్ర సృష్టించిన నాయకుడు బిర్సా ముండా అని పేర్కొన్నారు.ఆయనను ప్రజలు ప్రేమగా భూమి పుత్రుడని పిలిచేవారన్నారు. చిన్ననాటి నుండి బిర్సాకు నాయ కత్వ లక్షణాలు ఉండేవని, ప్రకృతి అరణ్యాలు, భూమిపట్ల ఆదివాసి సాంప్ర దాయ ప్రేమ ఆయనలో బలంగా ఉండేవని చెప్పారు. బిర్సా బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఆదివాసి భూముల రక్షణ, మిషనరీల బలవంతపు మతమార్పిడి ఆపడం కోసం ఆదివాసి సాంప్రదాయ శక్తిని కూడగట్టి, ఆదివాసీలలో ఐక్యతను తీసుకొని వచ్చి, నిర్విఘ్నంగా ఆయుధాలు లేకుండా, ధైర్యంగా పోరాటాలు చేసిన గొప్ప యోధుడిగా నిలిచారని కొనియాడారు. సత్యం ధర్మం సమానత్వం ఆయన సిద్ధాంతాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయన పుట్టిన రోజున గౌరవార్థం జన జాతి గౌరవ దివస్ ప్రకటించిందని చెప్పారు. కార్యక్రమంలో బిజెపి పొదిలి మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాషా, బిజెపి మండల అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, బిజెపి నాయకులు శ్రీనివాస రెడ్డి,ఆకుపాటి లక్ష్మణ్, నూతక్కి నాగేశ్వరరావు, షేక్ రఫీ, షేక్ భాష తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా పిడి శ్రీహరికి మొంథా తుఫాన్ ఫైటర్ ప్రశంసా పత్రం

ఒంగోలు, మేజర్‌న్యూస్: మొంథా తుఫానులో ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు మండలంలో ప్రాణ నష్టం, పశువుల నష్టం, ఆస్తి నష్టం లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినందుకుగాను సంతనూతలపాడు మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.శ్రీహరి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు నుండి ఉత్తమ జిల్లా అధికారి అవార్డును అందుకున్నారు. ముఖ్యంగా స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి మొంథా తుఫానులో మండల స్థాయి అధికారులను, వివిధ శాఖల సిబ్బందిని ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలు ఎవ్వరు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా మరింతగా చైతన్యపరిచి ముందంజగా నిలిచి పలువురు ప్రజా ప్రతినిధులను, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తుల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజాబాబు స్పెషల్ ఆఫీసర్ శ్రీహరికి ఉత్తమ జిల్లా అధికారి అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అందరూ ఆరోగ్యంగా ఉండాలి: కలెక్టర్






నగరం, మేజర్‌న్యూస్: అందరూ ఆరోగ్యంగా ఉండాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చేందుకు స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దుదామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన నగరం శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ వినోద్‌కుమార్‌తోపాటు డిఎంహెచ్ఓ విజయమ్మ పాల్గొని వ్యక్తిగత పరిశుభ్రత, యుక్త వయసులో బాలికల్లో వచ్చే మార్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. బాలికలు ఆరోగ్యవంతులుగా ఉండేందుకు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. తొలుత కళాశాల ఎన్‌సీసీ కేడెట్లచే గౌరవ వందనం స్వీకరించి, ర్యాలీని ప్రారంభించారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం రహదారులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుదాం, ఆరోగ్యవంతులుగా ఉందాం అంటూ ప్లకార్డులు చేబూని, రేపల్లె-బాపట్ల రహ దారిలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్, ఆర్‌డీఓ రామలక్ష్మి, డివిఎల్‌డిఓ పద్మ, డిప్యూటీ సీఈఓ కృష్ణ, తహశీల్దారు నాంచారయ్య, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంఇఓ వీరాంజనేయులు, వైద్యులు, పంచాయితీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోకులం షెడ్డు ప్రారంభం




నగరం, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన నగరం గౌడపాలెంలో ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో నిర్మించిన గోకులం షెడ్డును జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ శనివారం ప్రారంభించారు. గోకులం స్థితిగతులు, పశువుల వివరాలు, గోమూత్ర నిల్వచేసే ట్యాంకులను ఆయన పరిశీలించారు. మండలంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల క్రింద చేపట్టిన వివిధ పనులను ఎంపీడీఓ ఎం. శ్రీనివాసరావును అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో ఆర్‌డీఓ రామలక్ష్మి, డిప్యూటీ సీఈఓ కృష్ణ, తహశీల్దారు నాంచారయ్య, ఎంపీడీఓ శ్రీనివాసరావు, లబ్ధిదారుడు ఉప్పాల చెన్నకేశవులు, లుక్కా గుడారంకయ్య, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లక్ష బిల్వార్చన మహోత్సవం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో వేంచేసియున్న శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ హేమ విశలేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం 42వ లక్ష బిల్వార్చన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం ప్రభాత సంకీర్తన, అనంతరం మారేడు దళములతో భజన సమాజంతో సంకీర్తన చేస్తూ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వర పూజ మహన్యాస



పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరిపించారు. ఒంటిగంటకు బిల్వార్చన గం 2ల నుండి కుంకుమార్చన, గం 7ల నుండి జ్యోతిర్లింగార్చన, అఖండ జ్యోతి దీపారాధన, మంత్ర పుష్పం, ఆశీర్వచనాలు జరిపారు. బిల్వార్చన పూజా కార్యక్రమంలో కుంచె శంకరరావు, రామకోటేశ్వరమ్మ, జవ్వాది కోటయ్య, పద్మ, ఆలా వెంకటేశ్వరరావు..వెంకట బసవమ్మ, అప్పికట్ల వెంకట దుర్గారావు..ధూలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. పూజల కార్యక్రమాన్ని దేవాలయ అర్చకులు మురికిపూడి దుర్గాప్రసాద్ శర్మ, వారి బృందం నిర్వహించారు. ఆదివారం దేవాలయ ప్రాంగణంలో సమారాధన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## డ్రగ్స్ డిటెక్షన్ కిట్‌ను పరిశీలించిన ఎస్పీ



సూర్య ప్రతినిధి బాపట్ల , మేజర్‌న్యూస్: జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడినా, కలిగి ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారు హెచ్చరించారు. గంజాయి, హెరాయిన్ వంటి ఇతర మాదకద్రవ్యాలను సులభంగా గుర్తించేందుకు ఉపయుక్తంగా ఉండే డ్రగ్స్ డిటెక్షన్ కిట్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఈగిల్ సెల్ విభాగం వారు బాపట్ల జిల్లాకు కేటాయించారు. జిల్లా ఎస్పీ డ్రగ్స్ డిటెక్షన్ కిట్‌ను జిల్లా పోలీసు ప్రధాన కార్యాల యంలో శనివారం ఓపెన్ చేసి పరిశీలించారు. కిట్‌ను ఏ విధంగా వినియోగించుకోవాలి, గంజాయి, హెరాయిన్ వంటి ఇతర మాదకద్రవ్యాలను ఏ విధంగా గుర్తిస్తుంది తదితర విషయాల గురించి ఆరా తీసి, క్లూస్ టీమ్ బృందానికి తగిన సూచనలు తెలిపారు. యువత ఉజ్వల భవిష్యత్తును అంధకారంగా మారుస్తున్న మాదకద్రవ్యాలను జిల్లాలో పూర్తిస్థాయిలో అరికట్టేందుకు కార్యాచరణను రూపొందించామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. జిల్లాలో గంజాయి విక్రయాలు, అక్రమ రవాణాకు పాల్పడినా, వాటిని కలిగి ఉన్నా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌బి-2 ఇన్‌స్పెక్టర్ ఎం. రాంబాబు, క్లూస్ టీమ్ ఎస్ఐ కె. వెంకటేష్, ఈగిల్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.



## అన్నదానాన్ని ప్రారంభించిన దారపనేని

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో వెలసి ఉన్న హరిహరపుత్ర శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో శనివారం అన్నదాన కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ప్రారంభించారు. అయ్యప్ప స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించారు. దేవస్థాన అర్చకులు చిమట పట్టాభి స్వామి స్వామి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రతి సంవత్సరం నవంబర్ 15 నుండి జనవరి 15 వరకు నిర్వహించే ఈ అన్నదానానికి పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య, విజయలక్ష్మి, మోపాడు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, ప్రమీల వారి ఆర్థిక సహాయంతో జరిగింది. అన్నదాన కార్యక్రమం అయ్యప్ప మాల భక్తులు, ఆంజనేయ స్వామి మాల భక్తులు, భవాని మాల భక్తులు, వెంకటేశ్వర స్వామి మాల భక్తులకు అన్నదాన



కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్ గుత్తి వెంకటరాజా, కావిటి వెంకటసుబ్బయ్య, రాచూరి సురేష్, ఒగూరి నరసింహారావు, రోశయ్య, గోగినేని వెంకటేశ్వర్లు, తిరివీధి హజరత్, దారపనేని నరసింహానాయుడు, యరశింగు రాయుడు, కావిటి నాగేశ్వరరావు, జాజం హరికృష్ణ అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## బిర్సాముండా జయంతి వేడుకలు: జెసి



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: గిరిజన సమస్యల పై బ్రిటిష్ పాలకుల తో పోరాటాలు చేసిన నాయకుడు బిర్సా ముండను ఆదర్శంగా తీసుకొని గిరిజనులు అభివృద్ధి చెందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ భావన తెలిపారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము వారి ఆదేశాల మేరకు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం వేటపాలెం మండలం, గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల నందు గిరిజన స్వాతంత్ర్య సమర యోధుడు "శ్రీ భగవాన్ బిర్సాముండా 150వ జయంతి, (జాన్ జాతీయ గౌరవ దివాస్) వేడుకల సందర్భంగా గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండ చిత్రపటానికి పూలమాలలు వేసి జాయింట్ కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన సమస్యల పై బ్రిటిష్ పాలకులతో పోరాటాలు చేసిన నాయకుడు బిర్సా ముండని ఆదర్శంగా తీసుకొని గిరిజనులు అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి బి.ప్రకాష్ రావు, మండల తహశీల్దార్, యంపీ డి ఓ, యంఈ ఓ, ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి, గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వీరయ్య, గిరిజన సంఘాల నాయకులు దేవరకొండ రాము, కొమరగిరి ప్రసాద్ రావు, భగవాన్, ఆశ్రమ, మరియు గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే కలిపిన బ్రాహ్మణ సదన్

బాపట్ల, మేజర్‌న్యూస్: సూర్యలంక రోడ్డు హెచ్ పి పెట్రోల్ బంక్ పక్కన శ్రీ భావపురి బ్రాహ్మణ సదన్ నూతన భావనము శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు, మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, మాజీ ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి. ఒకే చోట కూర్చుని కొద్దిసేపు మాటలు కలిపారు.

## మాస్టారు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అనగాని



రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలోని 10వ వార్డుకు చెందిన రేపల్లె పట్టణ టీడీపీ ఉపాధ్యక్షులు ఆడుసుమల్లి భీమ శంకర్ మాస్టారు అకాల మరణానికి చింతూస్తూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మేక రామకృష్ణ గోగినేని పట్టాభి రామారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి విజయం పట్ల అప్పిశెట్టి ప్రత్యేక పూజలు



గిద్దలూరు, మేజర్ న్యూస్: బీహార్ శాసనసభ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించడంతో గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ శంకర్ దంపతులు శని వారం రాచర్ల మండలం జేపీ చెరువు గ్రామ సమీపంలోని శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు రంగస్వామి ఆశీస్సులతో భారత ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హోం మంత్రి అమిత్ షా సంక్షేమ పాలనతో ఆ రాష్ట్ర ప్రజలు బిజెపి పార్టీకి ఘనవిజయం చేకూర్చారని అన్నారు. బిజెపి నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు బిజెపి సారధ్యంలో దేశం సుస్థిరత్వాన్ని సాధిస్తుందని అందుకు బీహార్ ఎన్నికనే ఉదాహరణ అన్నారు భగవంతుని దయ దేశ ప్రజల ఆశీస్సులు బిజెపి నాయకత్వానికి ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరారు పూజల అనంతరం ఆలయ ఈవో నాగయ్యను వారు సన్మానించి సత్కరించారు



## రహదారులకు యుద్ధప్రాతిపదికన

# మరమ్మతులు

### మొంథా తుపాను దెబ్బకు పలు చోట్ల రోడ్లపై ఏర్పడిన గుంతలు

### ఎమ్మెల్యే దామచర్ల ఆదేశాలతో మరమ్మతులకు శ్రీకారం

ఒంగోలు కార్పొరేషన్, మేజర్ న్యూస్: ఒంగోలు నగరంలో ఆపరేషన్ అతుకుల రోడ్లు మొదలైంది. ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ దెబ్బకు నగరంలోని పలు ప్రధాన రోడ్లు అక్కడక్కడా దెబ్బతిన్నాయి. రోడ్ల మీద గుంతలు ఏర్పడటంతో ప్రజలు, వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఈరోడ్లను పూర్వ పరిస్థితులకు తీసుకురావాలని నగరపాలక సంస్థ అధికారులను స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఆదేశించారు. తుఫాన్ అనంతరం ఇటీవల వర్షానికి దెబ్బతిన్న ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే రోడ్లమీద ఎర్పడిన గుంతలు తక్షణమే పూడ్చాలని కార్పొరేషన్ కమిషనర్ కె వెంకటేశ్వరరావుకు సూచించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు రంగంలోకి దిగిన కార్పొరేషన్ అధికారులు నగరంలోని ప్రధాన రోడ్లమీద ఉన్న గుంతలను గుర్తించి వాటికి ప్యాచ్ వర్క్‌లు చేయిస్తున్నారు.

#### రూ.40 లక్షలతో పనులు మొదలు

ఒంగోలు నగర పరిధిలోని 50 డివిజన్‌లలో ప్యాచ్ వర్క్‌లు చేసేందుకు గాను కార్పొరేషన్ సాధారణ నిధులు రూ.40లక్షలతో టెండర్లు పిలిచారు. నాలుగు వర్క్‌లుగా వీటిని విభజించి 222 చోట్ల రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని అంచనా వేశారు. అంచనా ప్రకారం గుంతలు పూడ్చే పనులకు శ్రీకారం చుట్టారు. నగరంలోని పలు చోట్ల గడిచిన రెండు రోజులుగా ప్యాచ్ వర్క్‌ల పనులు జరుగుతున్నాయి.

#### ప్రజల్లో హర్షం

తుఫాన్ వల్ల రోడ్లమీద ఎర్పడిన గుంతలతోపాటు, గతంలో ఉన్న గుంతలకు కూడా ప్యాచ్ వర్క్‌లు చేసే పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వివిధ డివిజన్‌లలో జరిగే పనులను స్థానిక టిడిపి నాయకులు, కార్పొరేటర్లు పర్యవేక్షిస్తున్నారు. తుఫాన్ వచ్చి పోయిన కొద్ది రోజుల్లోనే రోడ్ల మరమ్మత్తుల పనులు చేపడుతుండటం పట్ల నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రానున్న కొద్ది రోజుల్లోనే నగరంలోని అన్నీ ప్రాంతాల్లో రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక సంస్థ ఇంజినీర్ ఏసయ్య 'సూర్య'కు తెలిపారు.



## తుపానులో ఉద్యోగుల సేవలు భేష్

**మొదటి పేజీ తరువాయి** జరుగుతుందన్నారు. ప్రజల్లో శుభ్రత గురించి అవగాహన కల్పించడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఒక వ్యక్తి పరిశుభ్రంగా ఉంటే వారి కుటుంబం పరిశుభ్రంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, టాయిలెట్‌కి వెళ్ళిన తర్వాత చేతులు సబ్బుతో కడుక్కోవాలి, తినే ఆహారం కూడా పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు. శాసన సభ్యులు బి.ఎన్.విజయకుమార్ మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మద్దులూరు గ్రామానికి రావడం జరిగిదన్నారు. ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించడం చాలా ముఖ్యమన్నారు. తొలుత జిల్లా కలెక్టర్, శాసన సభ్యులతో కలసి మద్దులూరు ఎస్.సి కాలనీని సందర్శించి కాలనీ ప్రజలతో మాట్లాడి వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి చేతుల శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించి, పిల్లలతో కలసి స్వయంగా చేతులు కడిగి పరిశీలించారు. అనంతరం స్కూల్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయ జ్యోతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, మెప్మా పిడి శ్రీహరి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# అభివృద్ధిని ఓర్వలేకనే అసత్య ఆరోపణలు

### చీరాల నియోజకవర్గ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం

### రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ శరవేగంగా ఆస్పత్రి నిర్మాణ పనులు

### రూ.8.50 కోట్లతో చేనేత హ్యాండ్లూమ్ పార్కుకు శంకుస్థాపన

### అబద్ధాలు ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటా: ఎమ్మెల్యే కొండయ్య

సూర్యప్రతినిధి, బాపట్ల

చీరాల నియోజకవర్గ అభివృద్ధి కోసం విరామం లేకుండా అహర్నిశలు కృషి చేస్తు తుఫాను విపత్తు పరిస్థితులలో కూడా అధికారులు అందరిని సమన్వం చేసుకొని అందరం కలసి కష్టపడి పనిచేస్తేనే అధిష్టానం గుర్తించి సిఎం చంద్రబాబు అవార్డుతో సత్కారించారాని ఇలాంటి పరిస్థితిలో నాపై అసత్య ఆరోపణలు చేస్తూ నా ఇమేజ్‌ను డ్యామేజ్ చేయాలని చూస్తూన్నారని ఇలాంటి అబద్దాలను ప్రచారం చేసేవారి చట్టపరమైన చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య హెచ్చరించారు. శనివారం స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల విశాఖపట్నంలో ఆంధ్ర యూనివర్సిటీలో ఇండోర్ స్టేడియంలో 30వ సిసిఏ కన్ఫ్యూరెన్స్ జరుగుతుందని దీనికి ఉపప్రధాని, గవర్నర్, సిఎం, మంత్రులు హాజరై పరిశ్రమలు, పెట్టుబడులు, రాష్ట్ర అభివృద్ధిపై చర్చ జరుగుతుంది అన్నారు. ఈ సందర్బంలో ప్రభుత్వం వెంటనే నియోజకవర్గంలోని నాయునిపల్లి హ్యాండ్లుమ్ పార్క్ శంకుస్థాపన చేయాలని ఒక్క రోజు వ్యవది కూడా లేకుండా చెప్పకపోవడంతో హడావుడిగా చేయాల్సి వచ్చింది అని అందుకే అందరికి సమాచారం పూర్తి స్థాయిలో ఇవ్వలేక పోయమని స్పష్టత ఇచ్చారు. అయితే మౌలిక వసతులు రోడ్లు, డ్రైన్లు,డ్రింకింగ్ వాటర్ వంటి వాటికి రూ. 8.50 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. అయితే ఇప్పటికే క్రిటికల్ కేర్ హాస్పిటల్ శంకుస్థాపన చేయగా నిర్మాణంలో ఉందని అదేవిధంగా గత 25 ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఆటోనగర్‌ను తిరిగి ప్రారంభించామని అక్కడ 400 మందికి ప్లాట్‌లు కూడా కేటాయించటం జరిగిందన్నారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ప్రతిదీ సవాల్ గా తీసుకొని కుందేరు అభివృద్ధి, టూరిజం,ఫిషింగ్ హార్బర్, ఆర్ఓబి వంటి వాటిని ఆలోచన చేసి అధికారులను సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నాను అన్నారు. ఇలాంటి తరుణం లో నియోజకవర్గంలో కొంతమంది పనిగట్టుకుని అసత్య ఆరోపణలు చేస్తూ డబ్బులు అడుగుతున్నానని అబద్ధ ప్రచారాలు చేస్తున్నారన్నారు. అలాంటి వారిని ఇకపై ఉపేక్షించేది లేదని వాస్తవాలను నిరూపించాలని లేకుంటే అబద్ధ ప్రచారాలు చేసే వారిని అరెస్టు చేయించి జైలుకి పంపిస్తానని సూటిగా చెప్పారు. ఎలక్ట్రిసిటీ ట్రాన్స్ఫారం పెట్టేందుకు రూ. 20 వేలు అడిగినట్లు ప్రచారం చేశారని అసలు ఇంత వరకు ఎలక్ట్రిసిటీ ఏ ఉద్యోగి జోలికి వెళ్ళలేదని అంత అవసరం కూడా లేదన్నారు. 2.75 లక్షలు జనాభా ఉన్న చీరాల నియోజకవర్గంలో ఎక్కడ ఎం జరుగుతుందో ఎలా తెలుస్తుంది అని ఏదైనా సమస్య ఉంటే వెంటనే తన ద్రుష్టికి తీసుకురావాలని వాస్తవాలు తెలుసుకోవాలి అన్నారు. తప్పు జరిగితే నిలదీయాలని అన్నారు. ఇప్పటికే గతంలో రెండు సార్లు సాధారణంగా చెప్పానని ఇక ఇలాంటి వాటిని ఉపేక్షించే లేదని ఇలాంటివి చాలా ఇబ్బంది కరంగా ఉన్నాయన్నారు. కాబట్టి తప్పుడు ప్రచారాలు అసత్య ఆరోపణలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గతంలో ఇలాంటి అలవాట్లుతో అబద్ధ ప్రచారాలు చేశారేమో కానీ తన కాడ ఇలాంటి చెల్లవు అన్నారు. అధికారాన్ని ఎలా ఉపయోగించుకోవాలో ఎలా ఇబ్బంది పెట్టాలో కూడా నాకు తెలుసు అని అయితే అలా నేను ప్రవర్తించనని కాబట్టి రెచ్చగొట్టే చర్యలకు లేకుండా పద్దతిగా ఉండి ఇప్పటికైనా అబద్ధ ప్రచారాలు మానుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, టిడిపి సీనియర్ నాయకులు పోగదండ రవికుమార్ పాల్గొన్నారు.



# ఇంధన రంగంలో సైబర్ రక్షణ అత్యవసరం

**మొదటి పేజీ తరువాయి** అవసరమైన సైబర్ రక్షణ వ్యవస్థలను కూడా తయారు చేసుకోవాలి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు డబ్ల్యూఈఎఫ్ ముందుకు రావడం సంతోషం. ప్రపంచం అంతా గ్రీన్ ఎనర్జీ వినియోగం గురించే ఆలోచన చేస్తోంది. 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఏపీలో ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అతితక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేసి సరఫరా చేయాలనేది ప్రభుత్వ ఆలోచన. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు చేసి వినియోగాన్ని పెంచగలిగాం. ఏఐ లాంటి టెక్నాలజీ వినియోగం ద్వారా విద్యుత్ పంపిణీ నష్టాలు, సరఫరా వ్యయం తగ్గించాలి. అప్పుడే ఇంధన రంగంలో సుస్థిరత సాధ్యం అవుతుంది. వ్యవసాయం, వాణిజ్యం, పరిశ్రమలు, గృహాలు ఇలా అన్నిటికీ ఇలా ప్రతి రంగానికీ విద్యుత్ అవసరమే. ఈ మేరకు విద్యుత్ డిమాండ్‌ను తట్టుకునేందుకు... మరింత విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా ప్రజలకు లాభాలు కల్గించేలా మరింత మేలు జరిగేలా ఎక్కడికక్కడే విద్యుత్ ఉత్పత్తి చేసుకునేలా విధానాలను కూడా తయారు చేసుకుంటున్నాం. ట్రాన్స్‌మిషన్ నష్టాలను కూడా గణనీయంగా తగ్గించుకునేందుకు చర్యలు చేపట్టాం. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ప్రజలకు ప్రయోజనాలు కలిగేలా వ్యవస్థలు ఉండాలి. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద ఏపీలో సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టును వేగంగా చేపట్టాం." అని ముఖ్యమంత్రి వివరించారు.

#### డేటా సెంటర్లకు తక్కువ ఖర్చులో..

మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధి దిశగా దూసుకువెళ్తోంది. 6 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ విశాఖకు తీసుకురావాలని ఆలోచన చేశాం. ఇప్పుడది సాకారం అయ్యింది. ఇలాంటి డేటా సెంటర్లు వినియోగించే విద్యుత్ తయారు చేయటం ఓ సవాలు. అలాగే తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ తయారు చేయటం కూడా ముఖ్యమైన అంశం. అధిక ధరలకు విద్యుత్ ఉత్పత్తి చేసి డేటా సెంటర్లకు సరఫరా చేస్తే ఖర్చులు పెరిగిపోతాయి. అందుకే ఆధునిక టెక్నాలజీలపై ఆలోచన చేసిన సీఎం చంద్రబాబు వాటిని నిజం చేస్తున్నారు. సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ సైబర్ రెజిలియన్స్ సెంటర్ అనేది విద్యుత్ వ్యవస్థల రక్షణకు పనిచేస్తుంది. సీఎం ఆలోచన చేస్తే దానిని తక్షణం అమలు చేయాలని ఆదేశిస్తారు. అందుకే మంత్రులుగా మేమూ అధికారులు అంతా వాటిని సాకారం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వా ములు కావాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాను. అని లోకేష్ చెప్పారు.





#### గ్రీన్ ఎనర్జీలో ఏపికి భారీగా పెట్టుబడులు: మంత్రి గొట్టిపాటి

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ టెక్నాలజీ కోసం మాత్రమే కాకుండా ఇంధన వ్యవస్థల రక్షణ కోసం సిఈసిఆర్‌సి ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏపి 160 గిగావాట్ల గ్రీన్ విద్యుత్ ఉత్పత్తి దిశగా భారీ పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. ఈ సమయంలో విద్యుత్ వ్యవస్థల సెక్యూరిటీ చాలా ముఖ్యమని అభిప్రాయపడ్డారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండి జేరేమీ జర్గన్స్ మాట్లాడుతూ ఏఐ ట్రాన్సిషన్ సమయంలో ఇంధన వ్యవస్థల భద్రత అత్యంత కీలకమైన అంశంగా మారిందని చెప్పారు. ఏపీలో ఇంధన భద్రత, సైబర్ సెక్యూరిటీ అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవటం అభినందనీయమని చెప్పారు. విద్యుత్ ఉత్పత్తి, ఇంధన భద్రత విషయంలో భారత్‌లో వేగంగా నిర్ణయాలు జరుగుతున్నాయని ఇలాంటి సమయం లో వ్యవస్థల రక్షణ అత్యంత కీలకమైన అంశమని వివరించారు. సామాజికంగా, ఆర్థికంగా స్వావలం బన సాధించాలంటే ఈ తరహా కేంద్రాలు అవసర మవుతాయని జేరేమీ సూచించారు. ఈ కార్యక్రమం లో సీఎస్ విజయానంద్, ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృధ్వీతేజ్, ట్రాన్స్‌కో జేఎండీ సూర్య సాయి ప్రవీణ్‌చంద్, సుచీ కేడియాతో అధికారులు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ నగరం మండల శాఖ నూతన కార్యవర్గం




నగరం, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ నగరం మండల శాఖ జనరల్ సమావేశం శనివారం నిర్వహిం చారు. విద్యా రంగంలో ప్రస్తుత చోటుచేసికున్న పరిస్థితులను వారు కూలంకుషంగా చర్చించారు. తొలుత జాతీయ జెండాను ప్రధానోపాధ్యాయుడు పి. చాన్‌బాషా, ఎస్‌టిఎఫ్‌ఐ జెండాను కె. వసంత్ యూటీఎఫ్ జెండాను జిల్లా కార్యదర్శి ఎంవీబీ సుబ్రహ్మణ్యంలు ఆవిష్కరించారు. సమావేశానికి మండల శాఖ అధ్యక్షుడు కె. రాంబాబు అధ్యక్షత వహించారు. యుటిఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి సిహెచ్. కోటేశ్వరరావు, ఆర్థిక కార్యదర్శి కె. శ్రీనివాస్‌బాబులు తమ నివేదికలు సమర్పిం చారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవం గా ఎన్నుకున్నట్లు జిల్లా ఉపాధ్యక్షురాలు ఆర్. హరిప్రియ ప్రకటించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నూతన కార్యవర్గం

అధ్యక్షులుగా కె. రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్. కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులుగా పి. సహదేవరావు, ఉపాధ్యక్షులుగా బొమ్మిడి శ్రీనివాసరావు, సిహెచ్. మరియమ్మ, ఆర్థిక కార్యదర్శిగా కె. శ్రీనివాస్‌బాబు, మహిళా కార్యదర్శిగా బి. నరీశా, సిపిఎస్ కమిటీ కన్వీనర్‌గా ఎ. శివరామకృష్ణ, మండల ఆడిటర్‌గా జి. కృష్ణయ్య, జిల్లా కౌన్సిలర్లుగా ఐ. శ్రీనివాసరావు, ఎం. సురేష్, డి. గంగరాజు, బి. రామునాయక్, బి. శ్రీనివాసరావు, జె. పద్మావతి, జి. పద్మావతమ్మ, మండల కార్యదర్శిగా డి. శివశంకరరావు, ఎన్‌వి సుబ్బయ్య, పి. చంటిబాబు, పి. పూర్ణచం ద్రరావు, పి. హిమబిందు, ఎస్‌కె ముజాహిదు న్నీసాబేగం, కెవి నారాయణ, పి. గణేష్, సిహెం. భాస్కరరావు, సిపిఎస్ కమిటీ సిహెచ్ రెడ్డయ్య, ఎ. శివపార్వతి, పి. శ్రీనివాసరావు, మహిళా కమిటీ సభ్యులుగా మరో ఆరుగురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




## పుస్తక పఠనం మన జీవితానికి కరదీపిక

అద్దంకి, మేజర్‌న్యూస్: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శ్రీ హర్షిని డిగ్రీ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు పుస్తక ప్రదర్శన పుస్తక పఠన కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల కార్యక్రమం అద్దంకి ఆర్గనైజర్ మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించినారు. గడేపల్లి దివాకర్ దత్తు మాట్లాడుతూ పుస్తక పఠనం మన జీవితానికి కరదీపిక లాంటిదని, ఆత్మస్థైర్యాన్నిచ్చే ఏకైక ఆయుధం అని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ ఐక్యవేదిక అధ్యక్షులు.. జ్యోతి రమేష్ మాట్లాడుతూ విద్యార్థి దశలో నేర్చుకోవలసిన మంచి అలవాట్లకు దూరంగా ఉన్నవారు జీవితంలో వారు ఎదుగుదలకు దూరంగా ఉంటారన్నారు. పుస్తక పఠనం అనంతరం విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయంలోని బుక్స్ అన్నియు ఎంతో మక్కువతో పరిశీలించారు. ప్రోగ్రాం ఆర్గనైజర్ మన్నం త్రిమూర్తులు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, బి రమేష్, శశిధర్, శ్రీను పాల్గొన్నారు.



## గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

చిన్నగంజాం మేజర్‌న్యూస్: విద్యార్థులు ఫోన్ లకు టీవీలకు దూరంగా ఉంటూ గ్రంథాలయాలకు దగ్గరగా ఉండాలని రాజుబంగారుపాలెం ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఆర్.ఎస్.వి.పోతు రాజు కోరారు.58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథపాలకుడు అలహరి ముహన లక్ష్మీ నరశింహచార్యాలు ఆద్వర్యంలో శనివారం చిన్నగంజాం శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు ఏర్పాటు చేశారు .ఈ పుస్తక ప్రదర్శనను ఆర్.ఎస్.వి.పోతు రాజు ప్రారంభించారు.ఈ యొక్క పుస్తక ప్రదర్శనను 22 పాఠకులు 25బిసి సంక్షేమ వసతిగృహ విద్యార్థినిలు ఆసక్తిగా తిలకించారు. విద్యార్థి దశ నుండి అందరూ.గ్రంథాలయానికి రావడం ఒక అలవాటుగా చేసుకోవాలని వక్తలు కోరారు.ఇ కార్యక్రమంలో గ్రంథపాలకుడు అలహరి ముహన లక్ష్మీ నరశింహచార్యాలు,ఆర్.ఎస్.వి.పోతురాజు,విద్యార్థులు పాల్గొన్నారు.



## ధర్మరక్షణ కోసం కృషి చేసిన స్వామి లక్ష్మణానంద సరస్వతి

నగరం, మేజర్ న్యూస్: ధర్మరక్షణ కోసం స్వామి లక్ష్మణానంద సరస్వతి అహర్నిశలు కృషి చేశారని, అనంతరం మతఛాందస్సుల చేతుల్లో 2008లో హత్యకు గురికాబడ్డారని బాలవికాస్ జిల్లా కన్వీనర్ యల్లాప్రగడ సీతాపతి అన్నారు. శనివారం స్థానిక మండల సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వామి లక్ష్మణానంద సరస్వతి సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మ రక్షా దినోత్సం కార్యక్రమాన్ని శ్రీగిరిపురంలో వేంచేసిన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహించారు. స్వస్థలమైన కందమాం జిల్లా అడవి ప్రాంతంలో గిరిజన ప్రజలను సామాజికంగా, ధార్మికంగా అభివృద్ధి చేస్తూ, గురుకుల పాఠశాలలు, సంస్కృత కళాశాలలు ఏర్పాటు చేశారని సీతాపతి తెలిపారు. తొలుత స్వామి లక్ష్మణానంద సరస్వతి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం పూడివాడ, బెల్లంవారి పాలెం గ్రామాల్లో ధర్మ రక్ష దినోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, చింతల మురళీకృష్ణ, పరిశా శివరాంబాబు, యల్లావుల అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.



## పుస్తక ప్రదర్శన, వ్యాసరచన పోటీలు

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు 58వ,జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం కొల్లూరు శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను కె.సంధ్యా పి.హెచ్.సి వైద్యురాలు ప్రారంభించారు.తదనంతరం సంధ్యా విద్యార్థిని విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించి విద్యార్థినీ విద్యార్థులు ప్రతి రోజు గ్రంథాలయంను సందర్శించి తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని,విద్యార్థులకు గ్రంథాలయాలు విజ్ఞాన సముపార్జక కేంద్రాల వంటివని అన్నారు.అనంతరం సబ్ జూనియర్స్ కు గ్రంథాలయాలు వాటి ఉపయోగాలు,జూనియర్స్ కు గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు మరియు సీనియర్స్ కు డిజిటల్ గ్రంథాలయాలు అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించడమైనది.ఈ పోటీలను సి.హెచ్.ఓ కె.విజయలక్ష్మి,హెల్త్ సూపర్వైజర్ పి.రాజ్యలక్ష్మి,ఉపాధ్యాయులు పి.అనిల్ కుమార్ మరియు గ్రంథాలయ అధికారి వై .రాంబాబు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు మరియు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యం




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: పరిసరాల పరిశుభ్రతతో పాటు ప్రతి వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలని మండల ప్రత్యేక అధికారి బి వేణుగోపాల్ అన్నారు.స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయము మరియు ఐలవరం జడ్పీ హైస్కూల్ నందు జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి డాక్టర్ బి వేణుగోపాల్,ఎంపీడీవో ఎస్.వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఐలవరం ఉన్నత పాఠశాల యందు విద్యా ర్థులతో కలిసి మానవ హారం నిర్వహించారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయం ఎదుట అధికారులు, డ్వాక్రా మహిళలు,సిబ్బంది ర్యాలీ నిర్వహిం చారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. శ్రీని వాసరావు,డిప్యూటీ ఎంపీడీవో విజయ్ బాబు, ఏపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ, మండల రెవిన్యూ అధికారులు,కార్యాలయ సిబ్బంది, పారి శుధ్య సిబ్బంది,డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.




## ఆర్టీసీ డిపో వద్ద సిఐటియూ ధర్నా

చీరాల, మేజర్‌న్యూస్: ఆర్టీసీలో పెరిగిపోతున్న కార్మికులు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ ఆధ్వర్యంలో చీరాల ఆర్టీసీ డిపో వద్ద ధర్నా నిర్వహిం చారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జరిగిన ఈ కార్యక్రమంలో సీఐటీయూ బాపట్ల జిల్లా అధ్యక్షుడు ఎం. వసంతరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పనిగంటలను తక్షణమే తగ్గించాలని అన్నారు.ఉచిత బస్సు పథకం అమలుతో ఆర్టీసీపై భారీ భారం పడుతోందని, ఆగస్టు నుంచి ఇప్పటివరకు సుమారు 600 కోట్లు, సంవత్సరం మొత్తం మీద 3 వేల కోట్లు భారం పడుతుందని పేర్కొన్నారు. ఈ మొత్తాన్ని ప్రభుత్వం వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు.రద్దీ ఎన్నడూ లేని విధంగా 120 శాతం పెరిగిందని దీనికి తగిన విధంగా సిబ్బంది సంఖ్యను పెంచాలని సూచించారు. కేఎంపిఎల్ పేరిట కార్మికులపై జరుగుతున్న వేధింపులను వెంటనే నిలిపివేయాలని అన్నారు.సమస్యలు పరిష్కరించకపోతే అన్ని యూనియన్లను కలుపుకొని ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ యూనియన్ నాయకులు ఈ.కొండయ్య, కె.బికే రెడ్డి, వై.వి.రావు, ఎస్.ఆర్.ఎం.రావు, ఎస్.కే.భాష, సిహెచ్.వెంకటేశ్వరరావు, కె.జై రావు, హయ్యర్ బస్సు యూనియన్ నాయకులు ఎన్. మాణిక్యరావు, జి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలి: ఎంపిడివో



నిజాంపట్నం, మేజర్ న్యూస్: గ్రామంలో ప్రజలు ఆరు బయటకు మలవసర్జనకు వెళ్లకుండా మరుగుదొడ్లను వినియోగించుకోవాలని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి తెలియజేశారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలోభాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం ఎంపీడీవో నాగలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని మరియు భోజనానికి ముందు తరవాత మీ చేతులను శుభ్రంగా కడుక్కోవాలి అన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని కలుషితం చేయకూడదని విద్యార్థుల చేతచేతులను నీటితో శుభ్రంగా కడిగించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ లక్ష్మీనారాయణ, ఏపిఎం మస్తాన్, సిసి శేషగిరి, మరియు తాసిల్దార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## చేతులు శుభ్రతతోనే ఆరోగ్యం

నగరం, మేజర్‌న్యూస్: ఏదైనా ఆహారం భుజించే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, అప్పుడే ఆరోగ్యంగా ఉంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన నగరం శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చేతుల శుభ్రత-ఆరోగ్యానికి భద్రత అనే కార్యక్రమం నిర్వహించగా మండల పరిధిలోని ఈదుపల్లి ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు పి. తేజోరమణ, టి. సుభాషిణిలు ఇచ్చిన సందేశాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్, ఆర్‌డీఓ రామలక్ష్మి, డిఎంహెచ్‌ఓ విజయమ్మ, డిఎల్‌డిఓ పద్మ, డిప్యూటీ సీఈఓ కృష్ణ, తహశీల్దారు నాంచారయ్య, ఎంపీడీఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఇల్లు నిర్మించుకోవాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామములో కొత్తగా గృహ నిర్మాణముల కొరకు దరఖాస్తు చేసిన లబ్ధిదారులతో శనివారం సాయంత్రం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అవగాహన సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ నిబంధనలు తెలియచేసి,ఇళ్ళు నిర్మాణము చేసుకొనుటకు అంగీకరించిన లబ్ధిదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,భట్టిప్రోలు గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీరు రావూరి సౌమ్య రేవతి,వర్క్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల





## పారిశుద్ధ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొంటూ పరిసర ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు సూచించారు. శనివారం ఓల్డ్ టౌన్ లో గల మున్సిపల్ హైస్కూల్ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా చేతులు ఎలా శుభ్రం చేసుకోవాలో దానిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ పారిశుద్ధ్యం ఎక్కువగా ఉండటం వల్ల అంటూ రోగాలు ప్రబలి విష జ్వరాలు వస్తాయని ప్రతి విద్యార్థి వారు ఉంటున్న పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, మున్సిపల్ చైర్ పర్సన్ కట్ట మంగ,వైస్ చైర్మన్ తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా పాల్గొన్నారు.



## జడ్పీ పాఠశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని తిమ్మాయపాలెం జడ్పీ పాఠశాల నందు స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్తు డిప్యూటీ సీఈఓ మరియు అద్దంకి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ పి బాలమ్మ, ఎంపీడీవో వరూధిని మరియు మండల విద్యాశాఖ అధికారి కెవి శ్రీనివాసరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు పరిశుభ్రత మీద అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిప్యూటీ సీఈఓ మరియు అద్దంకి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ పి బాలమ్మ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరు అవ్వాలని భోజనం చేసేటప్పుడు హ్యాండ్ వాషింగ్ చేసుకోవాలని ఉదయాన్నే పరిశుభ్రంగా స్నానం చేసి నీటిగా రెడీ అయ్యి పాఠశాలకు వచ్చే విధంగా ప్రతి ఒక్కరు ఉండాలన్నారు.



## ముగిసిన ఐదు రోజుల వర్క్ షాప్

బాపట్ల మేజర్‌న్యూస్: ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డా. నాగ సతీష్ శనివారం ప్రధాన అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు డిజిటల్ ఫోరెన్సిక్స్ మరియు సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ రంగాల్లో సాధించిన ప్రాక్టికల్ నైపుణ్యాలు భవిష్యత్తులో వారికి గొప్ప అవకాశాలని అందిస్తాయి. ఇలాంటి వర్క్‌షాప్‌లు విద్యార్థుల్లో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందిస్తాయి అని పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్‌కు రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించిన విజయవాడకు చెందిన Supraja Technologies సంస్థ నుండి కుమార్ మరియు ఆయన టీమ్ సభ్యులకు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ విభాగాధిపతులు కృతజ్ఞతలు తెలిపారు. వారు గత ఐదు రోజులుగా విద్యార్థులకు సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ పద్ధతులు, డిజిటల్ సాక్ష్యాల విశ్లేషణ, ఫోరెన్సిక్ టూల్స్ వినియోగం, డేటా రికవరీ వంటి కీలక అంశాలలో లోతైన ప్రాక్టికల్ శిక్షణ అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఈ వర్క్‌షాప్ సైబర్ సెక్యూరిటీ పట్ల తమ దృక్పథాన్ని మార్చిందని, సిద్ధాంత జ్ఞానం మాత్రమే కాకుండా, డిజిటల్ సాక్ష్యాల సేకరణ, విశ్లేషణ, రిపోర్టింగ్ వంటి అంశాలపై ప్రత్యక్ష నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. అలాగే, రిసోర్స్ పర్సన్లు అందించిన హ్యాండ్స్-ఆన్ సెషన్లు, రియల్ టైమ్ కేస్ స్టడీలు, ప్రాబ్లమ్ సాల్వింగ్ యాక్టివిటీస్ తమకు విశ్వాసాన్ని పెంచాయని పేర్కొన్నారు. నిర్వాహకులు, ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు కలిసి వర్క్‌షాప్‌ను విజయవంతగా నిర్వహించినందుకు పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# గ్రంథాలయాలు జ్ఞానానికి మూలాలు





రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రంథాలయాలు జ్ఞానానికి మూలాలు ఎందరో ఉన్నత స్థితిలో ఉండడానికి గ్రంథాలయాలు తోడ్పాటుగా ఉన్నాయని తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు అన్నారు. శనివారం 58వజాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని శాఖ గ్రంథాలయాన్ని ఆయన పరిశీలించి అనంతరం మాట్లాడుతూ ప్రతిభా పాటవాలకు గ్రంథాలయాలు తోడ్పాటుగా ఉన్నాయని ప్రతి ఒక్కరూ గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను చదువుకొని మరింత జ్ఞానం పొందుకోవచ్చని ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే ప్రతి విద్యార్థికి గ్రంథాలయాలు తోడ్పాటు అందిస్తాయని తహశీల్దార్ తెలిపారు. అనంతరం గ్రంథాలయ పరిస్థితిని పర్యవేక్షించారు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి గ్రంథాలయ అభివృద్ధిని ఎలా మెరుగుపరచలో కమిటీ మెంబర్లకు తెలియపరిచారు. అదేవిధంగా గ్రంథాలయంలో ఉన్నటువంటి సమస్యలను తహశీల్దార్ మున్సిపల్ కమిషనర్ సాంబశివరావులు గ్రంథాలయ దెవలప్మెంట్ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు కమిటీతో చర్చించి తగు చర్యలు తీసుకోవాల్సినదిగ సూచించారు. మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు మాట్లాడుతూ గ్రంథాలయం అభివృద్ధి కొరకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని 30 లక్షలు ప్రస్తుతం ఆ గ్రంథాలయం మున్సిపల్ బిల్డింగ్ లో నిర్వహించడం వలన ఆ బిల్డింగ్ ని మరమ్మతుల కోసం ఉపయోగించుటకు చర్యలు తీసుకొంటున్నారని తెలిపారు. గ్రంథాలయంలో నిర్వహించిన పుస్తక ప్రదర్శన గ్రంథాలయ నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకులైన కే. స్వాతి కుమారు సిబ్బంది వి.జగన్ తదితరులు పాల్గొన్నారు.

## కుందేరు అభివృద్ధిపైనే పట్టణ భవిష్యత్తు



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణ భవిష్యత్తు పూర్తిగా కుందేరు అభివృద్ధిపైనే ఆధారపడి ఉందని ప్రజా వేదిక వ్యవస్థాపక కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం అభిప్రాయ పడ్డారు. చీరాల ఎన్జీఓ కార్యాలయంలో కుందేరు డ్రైన్స్ అభివృద్ధి పోరాట కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి ఎన్.బాబురావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ రోజురోజుకూ ఒత్తిడికి లోనవుతోందని, చిన్నపాటి వర్షానికే ప్రధాన రహదారులు నీట మునుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కుందేరులో నీటి పారుదల సక్రమంగా జరగకపోవడంతో సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయని, దీనిపై ప్రభుత్వం అత్యవసర చర్యలు తీసుకోవాలని వక్తలు కోరారు. కుందేరు పూడికతీసి మురుగునీరు సమర్థవంతంగా కలిసేలా చర్యలు చేపట్టాలని, భవిష్యత్తు పట్టణ అవసరాలను దృష్టిలో పెట్టుకొని కొత్త పట్టణ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ఇబ్బందులు రాకుండా కుందేరు డ్రైనేజీ వ్యవస్థపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి అమలులోకి తేవాలని తెలిపారు. సమావేశంలో గోసాల ఆశీర్వాదం, ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్, సీపీఎం డివిజన్ కార్యదర్శి ఎన్.బాబురావు, కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు, జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్, దాసరి ఇమ్మానుయేలు, బ్రహ్మయ్య, చిరంజీవి, రామేశ్వరం కుమార్, బాసి పైడియ్య, జయరాజు, షేక్ జిలానీ, షేక్ మొహిద్దిన్, దోగుపర్తి కృష్ణ, పత్తిపాటి యేసుదాసు, దేవరపల్లి కోటేశ్వరరావు, ప్రసాద్, పోతురాజు, ముసలయ్య, దేవరపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల గదులను శుభ్రంగా ఉంచుకోవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: పరిశుభ్రమైన కళాశాలగా ఏ బి ఆర్ ను తీర్చిదిద్దేందుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ టి సి రవిచంద్ర కుమార్ కోరారు. శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను ఏబీఆర్ డిగ్రీ కళాశాల నందు నిర్వహించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు కళాశాల తరగతి గదులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రవిచంద్ర మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారని తెలిపారు. ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ప్రతినెల ఒక్కొక్క అంశాన్ని ప్రాతిపదికగా చేపడుతుండగా ఈ నెల వ్యక్తిగత సమాజ పరిశుభ్రత అనే అంశంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బాల గురవయ్య మాట్లాడుతూ మొక్కలు నాటాలని ఆయన అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు, పల్లె పెద్దలు పల్లె ప్రజలకు తెలియజేయాలని మనం పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం బాగుంటుందని ఆయన అన్నారు.

## ఎస్సైని సన్మానించిన ఎస్పీ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్:మామ్ ద తుఫాన్ సమయంలో పోలీస్ శాఖ సేవలను సమర్ధవంతంగా నిర్వహించిన వెలిగండ్ల ఎస్సై కృష్ణ పావనికి జిల్లా ఎస్పీ శ్రీ వి హర్షవర్ధన్ రాజు ప్రశంసా పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మహిళా ఎస్సై అయినప్పటికీ వెలిగండ్ల మండలంలో వాగులు వంకలు చెక్ డాములు వద్ద ప్రజలను వెళ్ళనికుండా ప్రాణా నష్టం కలగకుండా సమర్ధంగా తమ డ్యూటీని నిర్వహించినందుకు శనివారం నాడు ఆమెకు ప్రశంస పత్రాన్ని అందజేశారు.



## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడులోని అంగన్వాడి కేంద్రంలో పిల్లల తల్లులతో సమావేశం నిర్వ హించి పరిశుభ్రతపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ డి మాధవి లత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్ర త,బహిరంగ మల విసర్జన,మూత్ర విసర్జన,చేతుల పరి శుభ్రత పాటించవలసిన జాగ్రత్తల గురించి ఆమె వివరించారు. మల్ల విసర్జన బహిరంగ ప్రదేశాల్లో కాకుండా టాయిలెట్స్ ని వాడటం నేర్పించాలని తెలిపారు. కాలకృ త్యాలు తీర్చుకున్న తర్వాత భోజనానికి ముందు తప్ప నిసరిగా చేతులు శుభ్రం చేసుకోవాలని ప్రతి ఒక్కరు పరి శుభ్రత పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూప ర్వైజర్ కే రమాదేవి,అంగన్వాడి కార్యకర్తలు,తల్లులు పాల్గొన్నారు.



## మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం

బాపట్ల, మేజర్‌న్యూస్: సేవా సంస్థ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు. గెలుపొందిన ప్రతి విజేతలకు ప్రత్యేకమైన బహుమతి ప్రధానం చేశారు. సంస్థ అధ్యక్షులు పంగులూరి హరిప్రసాద్ అధ్యక్షతన సంస్థ చైర్మన్ డాక్టర్ బి. శరత్ బోస్ పాల్గొని విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను పెంపొందించుటకు, వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నామని తద్వారా విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచిన వారమౌతామని అన్నారు. సంస్థఅధ్యక్షులు పంగులూరీ. హరిప్రసాద్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు తోపాటు విద్యార్థులను ప్రోత్సహించుటకు వ్యాసరచన చిత్రలేఖనము, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామని తద్వారా విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకెళ్లడానికి అవకాశం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు సంస్థ డైరెక్టర్స్ వంకాయల. హరిబాబు, కోల. సుబ్బారావు, ట్రెజరర్ సిహెచ్ కేశవులు, సంస్థ మహిళా ప్రతినిధులు జోష్ణ శ్రీదేవి,ప్రధానోపాధ్యాయులు వై .సత్యవతి, అమిరిశెట్టి రమాదేవి పురం. సాంబశివరావు, షేక్ హసీనా, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరా నిఘాలో సంగుపాలెం కోడూరు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఉమామహేశ్వర్ ఆదేశాలతో పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంలో సంగుపాలెం గ్రామంలో చందోలు స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెంకట శివ కుమార్ పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ సంగుపాలెం కోడూరు సీసీ కెమెరా నిఘాలో ఉందని ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరిఒచారు. ప్రస్తుతం యువత మాదకద్రవ్యాల మత్తులో తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని ఎవరైనా గంజాయి మరియు డ్రగ్స్ విక్రయించిన సేవించిన తమ దృష్టికి తేవాలని, ముఖ్యంగా సెల్ ఫోన్ లో ఆన్లైన్ గేమ్ ద్వారా ఆర్థికంగా నష్టపోవడమే కాక ఆత్మహత్య కు దారితీస్తుందని అవసరం మేరకు సెల్ ఫోన్ నుఉపయోగించుకోవాలని



తల్లిదండ్రులు పిల్లలకు తగు జాగ్రత్తలు తెలియజేస్తూ వారితో కలిసి చర్చించుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు గ్రామంలో తటస్థించిన తమ దృష్టికి తేవాలని, ఎవరు కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని ఫ్రెండ్లీ పోలీసింగ్ కు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కోరారు. ఇంకా గ్రామ సమస్యలు ఏమైనా ఉంటే తనకు తెలియజేయాలని కోరగా గ్రామస్తులు అడిగిన సమస్యకు సానుకూలంగా స్పందిస్తూ ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టలేడని కావున ప్రతి ఒక్కరూ తమ తమ గృహాలకు వీలైనంతవరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అవకాశం ఉన్నంతవరకు గ్రామస్తులు సహకారంతో ప్రతి వీధికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి, గ్రామ పార్టీ అధ్యక్షలు కడియాల ప్రసాద్, బర్మా జాన్ బాబు, నర్రా హరికృష్ణ, వెంకట స్వామి, జయేంద్ర,బొర్రా ఫ్రాన్సిస్, నరజాల శ్రీనివాసరావు, చిన్నబ్బాయి, వడ్లమూడి పండుబాబు, మరియు గ్రామ పెద్దలు, యువకులు,పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు నాయకులు పాల్గొన్నారు.



## వినియోగదారుల పరిరక్షణ సంఘం నూతన కార్యవర్గం సభ్యుల ఎన్నిక

గిద్దలూరు, మేజర్ న్యూస్: 14/11/2025 వ తేదీన గిద్దలూరు తహసిల్దార్ కార్యాలయము ప్రక్కన వినియోగదారుల పరిరక్షణ సంఘ భవనము నందు నూతన కార్యవర్గ సభ్యులను, సంఘాన్ని ఎంపీక చేసుకోవడం నకు సమావేశం జరిగినది.. అందులో కార్య నిర్వాహక సభ్యులందరినీ కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అయినది.వారు కొన్ని సందేశమును కూడా ఇచ్చేశారు కానీ ఈ సంఘం పటిష్టంగా పనిచేయాలంటే అందరి సహాయ సహకారాలు ఉండాలనీ నేను ప్రెసిడెంట్ గా వీరారెడ్డి కోరడమైనది .. పోరాటపటిముగా మనము సంఘం యొక్క ఔన్నత్యాన్ని సంఘము ద్వారా ప్రజలకు సక్రమమైనటువంటి సేవ-సదుపాయాలు కలిగిస్తారని చెప్పేసి అందరు ప్రమాణ స్వీకారం చేయడమైనది.

**ఎన్నుకున్న కార్యవర్గ సభ్యుల వివరాలు**

ప్రెసిడెంట్ గా - వీరారెడ్డి వైస్ ప్రెసిడెంట్ గా - లియాఖత్ అలీ కొండయ్య ప్రధాన కార్యదర్శి - టి వెంకటేశ్వరరావు సంయుక్త కార్యదర్శి - డి వెంకటేశ్వర్లు పి, రమేష్ రెడ్డి ట్రెజరర్- జి వి ఎం గుప్తా ఆర్గనైజింగ్ సెక్రటరీ లు - ఎం వెంకటస్వామి గారు మరియు పి, కాశి రెడ్డి మరియు కార్యనిర్వహక సభ్యులు కన్జ్యూమర్ ఫోరం గిద్దలూరు..



## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సంకల్పానికి కట్టుబడాలి: ఎంపిడివో

కొమరోలు, మేజర్ న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సంకల్పానికి ప్రతి ఒక్కరూ కట్టుబడాలని ఎంపీడీవో ఎస్ సత్యం శనివారం నాడు సాస కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన కొమరోలు లో ఏర్పాటుచేసిన ర్యాలీ అనంతరం తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక డిప్యూటీ ఎంపీడీవో జేసిహెచ్ చెన్నారావు ఆధ్వర్యంలో కొమరోలు గ్రేడ్ వన్ పిడిఓ డి బ్రహ్మయ్య మరియు సచివాలయ సిబ్బంది ఎస్ బి ఎన్ ఆర్ ఎం పాఠశాల విద్యార్థులతో కలసి స్థానిక ఆంజనేయ దేవాలయ కూడలి నుండి బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులు, పిఆర్ఏఈ ఈరయ్య, మండల పరిషత్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఎస్బిఎన్ఆర్ఎమ్ విద్యార్థులు, సిబ్బంది, పొదుపు మహిళలు, పాల్గొన్నారు.

## బండ్లమ్మ ఆలయంలో పాత పీఠము తొలగింపు

పిట్టలవానిపాలెం, మేజర్ న్యూస్: చందోలు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ బగలాముఖి బండ్లమ్మ అమ్మవారి ఆలయం లో కల పాత సిమెంటు పీఠము, సిమెంట్ సింహములు భిన్నమైనందున డోనార్ స్కీన్ కింద నూతన రాతి పద్మ పీఠము పంచలోహముల సింహ ములు ఏర్పాటు చేయుటకు గాను బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తమ కుటుంబ ము నుండి 10 లక్షల విరాళము అందజేస్తానని అందుకు సంబంధించిన పనులు ఏర్పాటు చేయమని చెప్పిన ప్రకారము దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల ప్రకా రము శనివారం అమ్మవారి ముందుగల సిమెం టు పద్మ పీఠము, ఇరువైపులా కల సిమెంట్ సింహములను అధికా రులు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ పూజారులు, భక్తుల సమక్షం లో తొలగింపు చేయగా పీఠం మధ్యలో 2001 సంవత్సరంలో నిక్షిప్తం చేయబడిన రాగి యంత్రములు మూడు, స్టీలు నాణెములు 21, పాదరసము లభించినదని ఇవన్నీ సీల్ చేసి అధికారుల సమక్షంలో ఆలయ పూజారులకు అందజేయడం జరిగిందని ఆలయ ఈవో తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పిట్టలవాని పాలెం మండలం తహసీల్దార్



ధూళిపూడి వెంకటేశ్వరరావు, చందోలు స్టేషన్ హౌస్ ఆఫీసర్ మర్రి వెంకట శివకుమార్, చందోలు గ్రామపంచాయతీ కార్యదర్శి బండ్లమూడి సుజాత, విఆర్ఓ అరుణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె శ్రీనివాసరావు దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎం గోపి ట్రస్ట్ బోర్డు చైర్మన్ కలకోట చక్రధర రెడ్డి,సభ్యులు కేతరాజు పట్టాభి రామారావు, వక్కలగడ్డ ప్రసాదు, దేవస్థానం వేద పండిట్ శ్రీరామ శర్మ,ఆలయ పూజారులు నరసారెడ్డి, పిట్టు బల్లారెడ్డి,కృష్ణారెడ్డి, సత్యా శిల్ప శాల తెనాలి కి చెందిన శిల్ప ఆచార్యులు మయా చార్యులు మరియు వారి బృందం , సిబ్బంది కె శ్రీనివాసరావు, ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు అని ఆలయ కార్య నిర్వహణాధికారి జి నరసింహమూర్తి అన్నారు.

## వ్యక్తిగత శుభ్రతతోనే ఆరోగ్యం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల బాపట్లలో ఏర్పాటు చేసిన జాతీయ సేవా పథకం (ఎన్. ఎస్. ఎస్) ఆధ్వర్యంలో వ్యక్తిగత మరియు సముదాయ శుభ్రత పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం శనివారం




విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల అసోసియేట్ డీన్: డా. మొగల్ సర్దార్ బెగ్, ఎన్. ఎస్. ఎస్ యూనిట్, ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రామ్?ఆఫీసర్లు, డా. వినోద, అసోసియేట్ ప్రొఫెసర్,డా. ఈ.గౌథమి, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఇతర అధ్యాపకులు మరి యు వాలంటీర్లు నిర్వహించారు. అసోసియేట్ డీన్, డా. మొగల్ సర్దార్ బెగ్ మాట్లాడుతూ కార్యక్రమంలో ప్రధానంగా వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమైనదో స్నానం, హెయిర్ కట్, దంత సంరక్షణ వంటి ప్రాథమిక అలవాట్లు, సముదాయ శుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణ వ్యర్థాల నిర్వహణ, చెత్త వేర్వేర వేయడం, రీసైక్లింగ్, అందరకీ శుభ్రమైన ప్రాం తాల అవసరం గురించి పేర్కొన్నారు. అనారో గ్యాలను నివారించడంలో శుభ్రత పాత్ర, మల విసర్జన మరియు మూత్ర విసర్జన సమస్యలు పై ప్రజల అవగాహన పెరిగే విధంగా ప్రచార కార్యక్రమాలు రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా, బాపట్లలోని ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థుల్లో పరిశుభ్రత మీద అవగాహన పెరిగడంతో పాటు, సమాజాన్ని ఆరోగ్యమయంగా తీర్చిదిద్దడంలో ఎన్. ఎస్. ఎస్ వాలంటీర్ల ప్రాముఖ్యత మరోసారి స్పష్టం అయింది.

## బసిరెడ్డి పల్లిలో గ్రామసభ

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ నందు స్వామిత్వ ప్రత్యేక గ్రామ సభ శనివారం జరిగినది. ఈ కార్యక్రమంలో కనిగిరి డిడిఓ శ్రీనివాస రెడ్డి గ్రామ ప్రజలు తమ ఇల్లు / స్థలాలకు సిబ్బంది కొలిచి జారీచేసిన నోటీసులకు యేమైన అభ్యంతరాలు ఉన్నచో తెలపాలని కోరారు.ప్రజలు అందరూ వంద శాతం ఆన్లైన్‌లో కట్టాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లో దర్శి డిప్యూటీ



ఎంపీడీఓ సుధాకర్ ,గ్రామ ఉప సర్పంచ్ సుబ్బారెడ్డి , పంచాయతీ అభివృద్ధి అధికారి గోపాల్ ,సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: శాఖా గ్రంథాలయం పెద్దారవీడు నందు తేదీ 15 11 2025న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శన నిర్వహించబడినది ఈ కార్యక్రమంలో రిటైర్డ్ స్టేట్ బ్యాంకు ఎంప్లాయ్ బాలాకి రెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పుస్తకాలు బ్రెయిలీ బుక్స్ తాళపత్ర గ్రంధాలు బ్రెయిలీ స్లేట్ మ్యాక్స్ రైతులు వాడే పండ్ల దంతే మొదలగునవి ప్రదర్శనలో ఉంచడం జరిగినది వీటిని విద్యార్థులు ఆసక్తిగా తిలకించి వాటి గురించి గ్రంథ పాలకుడు వై వెంకటేశ్వర రెడ్డిని అడిగి తెలుసుకున్నారు వారు ఎంతో సంతోషించి ఇలాంటి ఎప్పుడు మేము చూడలేదు సార్ అని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఎస్సే రైటింగ్ నిర్వహించడం జరిగినది.



## ఎమ్మెల్యే ఉగ్రకు పుష్పయాగ ఆహ్వానపత్రిక అందజేత

సిఎస్ పురం,మేజర్‌న్యూస్: ఈనెల 16వతేది ఆదివారం ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు కార్తీకమాసం సందర్భంగా అత్యంత వైభవంగా నిర్వహించే మాహాపుష్పయాగంకు రావాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజ నరసింహాబాబు, ధర్మకర్త కె.చినఆది నారాయణ ఆహ్వానపత్రిక అందజేశారు. శనివారం కనిగిరి క్యాంపు కార్యాల య టంలో ఎమ్మెల్యేను కలిసి ఆదివారం సాయంత్రం మాహాపుష్పయాగం పూజలు ప్రారంభించి వైభవంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేశామని ఈఓ తెలిపారు. ఈసందర్భంగా భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. ఈకార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది ఉన్నారు.



## రోటరీ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు

మార్టూరు,మేజర్‌న్యూస్: గన్నవరం రోడ్డులో డాక్టర్ శ్రీనివాసరావు హాస్పటల్ నందు వరల్డ్ డయాబెటిక్ డే సందర్భంగా షుగర్ పేషెంట్లకు పరీక్షలు చేసి తదనంతరం హాస్పటల్ కు వచ్చిన పేషెంట్ లందరికీ షుగర్ గురించి వివరించి షుగర్ ఉన్నవారు ఎక్కువగా డైట్ ఉండాలని చెప్పి జామకాయ మరియు కమలాలు ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు మాజీ అధ్యక్షులు చెన్నుపాటి బసవ రాములు రొటీరియన్ వంకాయలపాటి వెంకట శేషు బాబు, గరిమిడి శ్రీనివాసరావు, వీరన్నపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## తహసీల్దార్ బి.వి.రమణారావుక ప్రశంసాపత్రం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో మొంథా తుఫాన్ సందర్భంగా మండలంలో సమర్థవంతంగా పనిచేసిన తాళ్లూరు మండల తహసీల్దార్ బి.వి.రమణ రావు, శివరాంపురం వీఆర్వో పీ.చంద్రశేఖర రావును జిల్లా కలెక్టర్ రాజాబాబు సన్మానించి అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. ప్రజలు, నాయకులు అధికారులు అభినందనలు తెలిపారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# జిల్లా పోలీసు కార్యాలయంలో 'స్వచ్ఛ భారత్'

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా పోలీసులు 'స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో పోలీస్ అధికారులు, సిబ్బంది కలసి జిల్లా పోలీసు కార్యాలయం సహా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ కార్యక్రమం చేపట్టారు. పోలీస్ కార్యాలయ ప్రాంగణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రం చేసి, చెత్తను తొలగించారు. గుణపం, పారలు ఉపయోగించి పిచ్చి మొక్కలను తొలగించారు. ఇలా శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ, పర్యావరణ పరిరక్షణకు తమ పాత్రను పోషించారు. మురుగునీటి పారుదల కాలువలను శుభ్రం చేసి, పరిసరాలను పరిశుభ్రం చేయడానికి బ్లీచింగ్ పౌడర్ చల్లి శుభ్రం చేశారు.



అనంతరం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను కూడా చేశారు. అన్ని పోలీస్ స్టేషన్‌లలో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కలసి శుభ్రం చేయడంతో పాటు ఆవరణం, చుట్టూ ఉన్న చెత్త, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు.



గుణపం, పారలు చేతబట్టి పిచ్చి మొక్కలు తొలగించారు. చెట్లకు పాదులు తీసి నీరు పోశారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా ఈ కార్యక్రమం చేపట్టారు.



## కదిరిబాబురావు వ్యవసాయ విద్యార్థుల ఎన్ఎస్ఎస్ శిబిరం

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ విద్యాభ్యాసనలో భాగంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నియమాల మేరకు జాతీయ సేవాపథకం ప్రత్యేక శిబిరం కార్యక్రమాన్ని శీలంవారిపల్లె గ్రామంలో కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్ శనివారం ప్రారంభించారు.వారం రోజుల పాటు నిర్వహించే సేవాకార్యక్రమాల్లో భాగంగా మొదటిరోజు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి వైద్యాధికారులు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ వ్యవసాయ విద్యార్థులు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, వైద్యసిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం




ఉలవపాడు మేజర్‌న్యూస్: స్థానిక డిగ్రీ కళాశాల నందు స్వచ్ఛంధ్రా–స్వర్ణాంధ్రలో భాగంగా వ్యక్తిగత,సమాజ పరి శుభ్రతపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇన్చార్జి ప్రిన్సిపాల్ డి.సుజాత మాట్లాడుతూ విద్యార్థులందరూ తమ వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన కలిగి ఉండి సమాజంలో తోటి వారికి కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. కాలకృత్యాలు తీర్చుకున్న తర్వాత భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులు శు భ్రం చేసుకోవాలని, బహిరంగ మల, మూత్ర విసర్జన చే యడం గురించి గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించి మన పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆంగ్ల అధ్యాపకులు వి.ఎస్.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ గృహాల నుండి వచ్చే చెత్తను ఏవిధంగా విభజన చేసి పంచా యతీ వారికి అందించాలో వివరించారు. కళాశాల, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు విద్యార్థులు తమ సహకారం అందించాలని చెప్పారు. అనంతరం అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ర్యాలీ నిర్వహించారు.

## పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం




పొదిలి, మేజర్‌న్యూస్: పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పశు వర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ పి వేణు అన్నారు. శనివారం స్థానిక పశువైద్యశాలలో ప్రభుత్వం 50 శాతం రాయితీపై అందిస్తున్న పశుదానాను పశుపోషకులకు ఆయన అందజేశారు.కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ దోర్నాల అంజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మాదాల వారి పాలెం సొసైటీ అధ్యక్షులు ఎర్రం రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, టిడిపి నాయకులు వీరిశెట్టి సురేష్, తలమల్ల వెంకటరావు, పశుపోషకులు పాల్గొన్నారు.




## చీమకుర్తి మండల ఎస్.టీ.యు, నూతన కార్యవర్గం ఏకగ్రీవం

### నూతన అధ్యక్షులుగా కే.శ్రీనివాసరావు ఏకగ్రీవం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండల ఎస్టీయూ మండలశాఖ నూతన కార్యవర్గ సమావేశము కొమ్మలపాటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా కనిగిరి మండల శాఖ అధ్యక్షులు తుమ్మ వెంకటేశ్వర్‌రెడ్డి, పరిశీలకులుగా రాష్ట్రకార్యదర్శి చల్లా శ్రీనివాసులు హాజరైనారు. ఈ సందర్భంగా చీమకుర్తి ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షులుగా కొమ్మలపాడు శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శిగా అప్పనబోయిన శ్రీనివాసులు, జిల్లా కౌన్సిలర్స్ నాగయ్య, యల్లయ్య, పూర్ణయ్య, ఖాదర్‌భాషా, నందయ్య, మల్లేశ్వరి, ఉమాదేవి, ఆర్థిక కార్యదర్శిగా రమణయ్య, మహిళా కన్వీనర్‌గా కోటమ్మ ఏకగ్రీవంగా సభ్యుల ఆమోదముతో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టిఈటి నుంచి మినహాయింపు ఇవ్వవలెనని, 12 వ పిఆర్సీ కమిషన్ను ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు 30 ఐఆర్‌ను ప్రకటించాలని కోరారు.

## ఘనంగా మోరా శంకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



పొదిలి, మేజర్‌న్యూస్: కొనకనమిట్ల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక విశ్వనాథపురం లోని కాలేజీ రోడ్డులో భారీ జన్మదిన కేకును ఆయన కట్ చేశారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కాపురం నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఏలూరి సంజీవరెడ్డి, జిల్లా ఆర్టీఐ విభాగం కార్యదర్శి మండలపు శ్రీనివాసులు రెడ్డి, మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎంఆర్ఎఫ్ వెంకటేశ్వర్ రెడ్డి, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ ఇల్లూరి బాలకృష్ణారెడ్డి, జిల్లా ప్రచార విభాగం కార్యదర్శి రెడ్డం వెంకటరెడ్డి, కారుమూరి వెంకటేశ్వర్ రెడ్డి, వెన్న శ్రీరాములురెడ్డి లు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ,కోటి కాంతుల చిరునవ్వులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## భోపాల్‌లో ఇస్తే మాకు తరలిన కొమ్మలపాడు ముస్లిం యువకుడు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్‌లో జరగనున్న ఇస్తే మా కార్యక్రమానికి కొమ్మలపాడు నుండి ముస్లిం యువకులు సుమారు పదిమంది బయలుదేరి వెళ్లినట్లు టిడిపి రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్యదర్శి మోతాదు భాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో మోతాదు భాషాతో పాటు కాలేషా గారి వలి మోతాదు బాజీ బాయి అక్బర్ బాజీ గన్ను గారి సైదా చిన్న సైదా తదితరులు వెళ్లారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవ వేడుకలు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: శాఖాగ్రంథాలయం కొత్తపట్నం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రంథపాలకుడు సి. హెచ్. అజయ్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తపట్నం మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బాపూజీ, పురిని శ్రీనివాసులు హాజరైయ్యారు. అనంతరం బాలల దినోత్సవం పురస్కరించుకొని నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జీవితం ఎంతోమందికి ఆదర్శమన్నారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీ నిర్వహించారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న తహసీల్దార్ శ్రావణ్ కుమార్



దర్శి మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ పిరాజాబాబు చేతుల మీదుగా దర్శి తహసీల్దార్ శ్రావణ్ కుమార్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆస్తినష్టం ప్రారంభం జరగకుండా తహసీల్దార్ శ్రావణ్ కుమార్ ముందస్తు చర్యలు చేపట్టారు. ముందా తుఫాన్ ప్రభావం దరిశి పై ఎక్కువగా ఉన్న జిల్లా ఉన్నతాధికారులు ఇచ్చే సూచనలు సలహాలను పాటిస్తూ ఎప్పటికప్పుడు కిందిస్థాయి ఉద్యోగులను అప్రమత్తం చేసి నష్ట ప్రభావాన్ని లేకుండా చేశారు. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు చేతుల మీదుగా తహసిల్దార్ శ్రావణ్ కుమార్ ప్రశంసాపత్రాన్ని తహసిల్దార్ శ్రావణ్‌కుమార్ శనివారం అందుకున్నారు.

## గాండ్ల సంఘం కార్తీక భోజనం మహోత్సవం

పొదిలి, మేజర్‌న్యూస్: గాండ్ల సంఘం కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమం ఆదివారం స్థానిక దర్శి రోడ్ లోని గోశాల నందు అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, గాండ్ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉదయం 8 గంటలకు గోమాత పూజా కార్యక్రమం మరియు మహాశివ పంచామృతా భిషేకంతో కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, శ్రీమతి కందుల వసంత లక్ష్మి, రాష్ట్ర అధ్యక్షులు గ్రోసు సుబ్బారావులతో పాటు రాష్ట్ర ,జిల్లా నాయకులు హాజరవుతారన్నారు. పూజా కార్యక్రమం అనంతరం సభా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఎస్సీ హాస్టల్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని నూతన పోలీస్ స్టేషన్ పక్కన ఎస్సి హాస్టల్ నిర్మాణం కొరకు స్థలాన్ని పరిశీలించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విద్యార్థులు హైస్కూల్ నుండి హాస్టల్‌లోకి వచ్చే విధంగా మెయిన్ రోడ్ నుంచి హాస్టల్‌కి వెళ్లేందుకు 40 అడుగుల రోడ్డు ఏర్పాటు చేయాలని అలాగే హాస్టల్ ప్రాంగణానికి 50 సెంట్ల స్థలాన్ని సర్వే చేసి రికార్డును సంబంధిత అధికారులకు పంపించాలని తెలియజేశారు. అనంతరం కస్తూరిబా గాంధీ పాఠశాల ఆవరణంలో గత



ప్రభుత్వంలో ఆగిపోయి ప్రస్తుతం ప్రారంభమైన జూనియర్ కాలేజీ భవనం నిర్మాణ పనులు పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్‌తో మాట్లాడుతూ వాటర్ కీలింగ్ నాణ్యతగా భవనాలను నిర్మించా లని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్మ తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జి గాయం తిరుపతిరెడ్డి, టిడిపి నాయకులు గంటా శ్రీనివాసరెడ్డి (బెంగళూరు), ప్రధాన కార్య దర్శి మురహరి నరసయ్య, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ కుందూరు నారా యణరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు, సానికొమ్ము విజయభాస్కర్ రెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, పెంచికల రామకృష్ణ, ఉప సర్పంచ్ కత్తి కిషోర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## అత్యాచార నిరోధక చట్టం కఠినంగా అమలుపరచాలి: ఆర్డీవో

రేపల్లె మేజర్ మేజర్‌న్యూస్: బడుగు వర్గ అత్యాచార నిరోధక చట్టం మాన్యువల్ స్కావెంజర్స్ నిరోధక చట్టం కఠినంగా అమలుపరిచి బడుగులకు తోడ్పాటు అందించాలని ఆర్డీవో రామలక్ష్మి సూచించారు శనివారం డివిజనల్ స్థాయి కమిటీ మీటింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సమాజంలో బడుగు వర్గాల వారికి చట్టం ద్వార సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు.సమావేశంలో ఈ చట్టాల పరిధి వాటి అమలు, ప్రజల సహకారం అధికారుల బాధ్యతలు వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులుగా డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు,రేపల్లె తహసీల్దారులు, ఎంపీడీవోలు, డి ఎల్ పి ఓ కార్యాలయం వారు ఎన్జీవోలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశంసా పత్రం అందుకున్న పోలవరం విఆర్ఓ తేజ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పోలవరం వీఆర్వో చల్లా బ్రహ్మ తేజ రాజు జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మండలంలోని నాయుడుపాలెం, ముండ్లమూరు, పోలవరం గ్రామాలలో మోంత తుఫాన్ సమయంలో ప్రజలకి అందుబాటులో ఉండి సేవలు అందించినందుకు జిల్లా కలెక్టర్ రాజా బాబు చేతుల మీదుగా వి.ఆర్.ఓ శనివారం ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా విఆర్ఓ తేజను తహసీల్దార్ లక్ష్మి నారాయణ, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది, వి.ఆర్.ఓలు తేజను అభినందించారు.

## తుఫాన్ మధ్యన ప్రజల రక్షణలో తహసీల్దార్ వాసుదేవరావు అద్భుత సేవలు

- ప్రజల ప్రాణాలు ప్రాధాన్యం
- మూడు రోజుల పాటు నిద్రాహారం, విశ్రాంతి లేకుండా సేవలు ప్రశంసల వర్షం
- జిల్లా కలెక్టర్, ఎస్పీ గుర్తింపు



పామూరు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజలను రక్షించడంలో పామూరు తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు చూపిన సేవలు రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచాయి. మూడు రోజుల పాటు నిరంతర వర్షం, వేగవంతమైన గాలులు, ప్రళయ దృశ్యాల మధ్య నిద్రాహారం లేకుండా ప్రజల మధ్య తిరిగి సహాయక చర్యలు స్వయంగా సమన్వయం చేశారు. శరణాల గృహాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ భవనాలలో తక్షణ సహాయం అందేలా తన సిబ్బందితో కలిసి నిరవధికంగా కృషి చేశారు. ప్రజల ప్రాణాలు ముఖ్యమని గళమెత్తిన ఆయన ఆచరణలో చూపిన అంకితభావం స్థానికులను కేవలం రక్షించడమే కాక ధైర్యస్ఫూర్తిని నింపింది. సహాయ పథకాలు ఆహార వినియోగం అత్యవసర వైద్య సేవల పాలనలో ఆయన సమష్టి నియంత్రణ పరిపాలనా సమర్థతకు నిదర్శనమైంది. అతని అచంచల సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజులు అధికారికంగా శనివారం ప్రశంసలు అందజేశారు. అవార్డు స్వయంగా అందుకోకపోయినా పామూరు ప్రజల మనసుల్లో ఆయన సేవలు శాశ్వతంగా చెరగని ముద్ర వేశాయి. మొంథా తుఫాన్ కష్టకాలంలో తహసిల్దార్ వాసుదేవరావు చేసిన సేవలు ప్రజాసేవే ప్రథమ ధర్మం అనే మాటను సాక్షాత్కారంగా నిలిపాయి.

## పరిశుభ్ర గ్రామానికి మహిళలే కీలక పాత్ర



కొమరోలు, మేజర్‌న్యూస్: పరిశుభ్ర గ్రామాన్ని ఏర్పాటు చేసుకోవడంలో మహిళలు కీలక పాత్ర వహించాలి అని ఎంపీడీవో ఎస్ సత్యం శనివారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ ఎస్ డి జి శిక్షణ కార్యక్రమంలో పొదుపు మహిళలను ఉద్దేశించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక డిప్యూటీ ఎంపీడీవో జెసిహెచ్ చెన్నారావు అధ్యక్షత వహించారు. అనంతరం ఆయన సాసా కార్యక్రమంలో భాగంగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అందరితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం శిక్షకులు మాట్లాడుతూ గ్రామాలు సుస్థిరాభివృద్ధి సాధించాలంటే 17 రకాలైన లక్ష్యాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ఆ లక్ష్యాలను చేరుకోవాలంటే గ్రామంలోని ప్రతి ఒక్కరు సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా ఎవరి స్థాయిలో వాళ్ల గ్రామాభివృద్ధికి తోడ్పాటు సహాయ సహకారాలు అందించాల్సి ఉంటుందని తెలియజేశారు. ప్రాముఖ్యంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలంటే మహిళలు ప్రధాన పాత్ర పోషించాల్సి ఉంటుందని, గృహంలో తడి పొడి చెత్తలను వేరుపరచడం, అలాగే గృహవాసులందరికీ అవగాహన కలిగించడం, పరిశుభ్రంగా ఉంచుకోవడం పట్ల గృహాల నుండే మొదలైతే, గ్రామమంతా పరిశుభ్రంగా ఉంచుకోవడం సులభతరం అవుతుందని, కావున ఎస్ హెచ్ జి మహిళలందరూ గ్రామాల సుస్థిరాభివృద్ధిలో పాల్గొని లక్ష్యాలను నెరవేర్చాలని తెలియజేశారు. కార్యక్రమం లో గ్రేడ్ ఒన్ పీడీఓ డి బ్రహ్మయ్య, పొదుపు వి ఒ లు, వి ఒ ఏ లు పాల్గొన్నారు.




## శనగ పంటపై రైతులకు శిక్షణ

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని శామంతపూడి గ్రామంలో రైతులకు శనగ పంటపై శిక్షణా కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారిని కె.రాధ నిర్వహించారు. ఆత్మ ఆధ్వర్యంలో కిసాన్ గోష్ఠి కార్యక్రమం దర్శి మండలంలోని సమంతపూడి గ్రామంలో శనగ పంట వేసే రైతులకు శిక్షణ కార్యక్రమం ను మండల వ్యవసాయాధికారి, కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి శాస్త్రవేత్త డాక్టర్ టి. వెంకటేశ్వర్లు రెడ్డి నిర్వహించారు. ఆ గ్రామంలో రబీ సీజన్లో సాగు చేసే శనగ, మొక్కజొన్న, వరి పంటలలో యాజమాన్య పద్ధతుల గురించి కూలంకషంగా వివరించారు. కార్యక్రమంలో ఆత్మ బిటిఎమ్ నాగభూషణం, ఎంపీఈఓ నరేంద్ర రైతులు పాల్గొన్నారు.

## విశాఖలో సీఐఐ సదస్సు - ఏపికి భారీ పెట్టుబడులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా భారీ అవకాశాల్ని తీసుకొస్తోందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డా.ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం జరిగిన తొలి రోజు సదస్సులోనే ఏపీకి రికార్డు స్థాయిలో పెట్టుబడులు చేరటం రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. మొత్తం 400 ఎంవోయూలు కుదిరి, రూ. 11,91,972 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రావడం ఎంతో హర్షనీయమన్నారు. వీటి ద్వారా 13,32,445 కొత్త ఉద్యోగాలు సృష్టించబోతుండటం రాష్ట్ర యువతకు ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో జరిగిన కార్యక్రమంలోనే 41 ఎంవో యూలు, వాటి ద్వారా రూ. 3.50 లక్షల కోట్ల పెట్టుబడులు, 4.16 లక్షల ఉద్యోగాలు నమోదుకావడం ఎంతో సం తోషించదగ్గ విషయం అన్నారు. మంత్రుల సమక్షంలో మరో 324 ఎంవోయూలు కుదిరి, వాటి ద్వారా రూ. 8,41,786 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి చేరుతుండటం విశేషం అన్నారు. కేంద్రమంత్రు లను రాష్ట్రానికి తీసుకొచ్చి ఏపీలో పెట్టుబడుల అవకాశాలను పెంచారని కొనియాడారు. వారి ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను పరిశ్రమల కేంద్రంగా మలచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు రాబోయే రోజుల్లో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా కనిపిస్తున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు మంత్రి నారా లోకేష్, టీజీ భరత్‌లకు ఏలూరి అభినందనలు తెలిపారు.



## కేశవరపు జాలిరెడ్డికి ఘన సత్కారం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన కేశవరపు జాలిరెడ్డిని మండల కో ఆప్షన్ సభ్యుడు, స్థానిక యూత్ సభ్యులు శనివారం ఘ నంగా సత్కరించారు. ఉపాధ్యాయ సమస్యలపై నిరంత రం పోరాడే వ్యక్తికి పదవీ రావడం వల్ల ఉపాధ్యాయులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా దంపతులకు పూలమాలవేసి శాలువాలతో సత్కరించా రు. అధ్యక్ష పదవి రావడం వల్ల నాయకులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

# పెదలంకలో పీఎం ప్రణామ్ కిసాన్ సంగోష్ఠి విజయవంతం

భట్టిప్రోలు,మేజర్ న్యూస్:బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం పెదలంక గ్రామంలో భారత ప్రభుత్వ సంస్థ మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో,ప్రాంతీయ మేనేజర్ ఎస్.చంద్రశేఖర్ నేతృత్వంలో, ఉద్యానశాఖ సమన్వయంతో శనివారం"పీఎం ప్రణామ్ కిసాన్ సంగోష్ఠి" కార్యక్రమం విజయవంతంగా జరిగింది. భట్టిప్రోలు మండలం పెదలంక, పేసర్లంక, చింతమోటు గ్రామాల నుండి సుమారు 100 మంది రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సేంద్రియ ఎరువుల ప్రాముఖ్యత, పీఎం ప్రణామ్ పథకం ద్వారా లబ్ధిపొందే సదుపాయాలు, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించుట,నేల ఆరోగ్య పరిరక్షణ, ఉద్యాన పంటల అభివృద్ధి వంటి అంశాలపై నిపుణులు రైతులకు అవగాహన కల్పించారు.మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ప్రాంతీయ




మేనేజర్.ఎస్.చంద్రశేఖర్ మాట్లాడుతూసంస్థ ఉత్పత్తులైన సిటీ కంపోస్ట్, ఆర్గానిక్ మాన్యూర్, మొలాసిస్ ఆధారంగా తయారయ్యే పొటాషియం (పిడిఎం)వంటి సేంద్రియ ఎరువుల ప్రయోజనాలు గురించి రైతులకు వివరించారు. "రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, నేల ఆరోగ్యాన్ని రక్షించడమే పీఎం ప్రణామ్ పథకం ప్రధాన లక్ష్యం"అని అన్నారు.జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎస్.ఎం.ఎ. ఖలీమ్ మాట్లాడుతూ ఉద్యానపంటలపై ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు,పథకాలు,శిక్షణ కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించారు.సేంద్రియ ఎరువుల వాడకం పంటల దిగుబడి, నాణ్యతను గణనీయంగా పెంచుతుందని తెలిపారు.బాపట్ల జీడి తోటల పరిశోధన సీనియర్ సైంటిస్ట్ కె. ఉమామహేశ్వరరావు,మాట్లాడుతూ వర్మీ కంపోస్ట్, బయో ఫర్టిలైజర్స్ వంటి సేంద్రియ ఉత్పత్తుల శాస్త్రీయ వినియోగ విధానం, ఉపయోగాన్ని వివరించారు.హార్టికల్చర్ ఆఫీసర్ కళ్యాణ చక్రవర్తి రైతులకు అందుబాటులో ఉన్న ఉద్యాన పంటల ప్రభుత్వ పథకాలు, అర్హతలు,లబ్ధిపొందే విధానాలను వివరించారు. ఈ దిశగా పీఎం ప్రణామ్ పథకం రైతులకు శక్తివంతమైన తోడ్పాటు అందిస్తుంద ని వక్తలందరూ అభిప్రాయపడ్డారు.

## నేడు ఎమ్మెల్యే ఉగ్ర నేతృత్వంలో మెగాజాబ్ మేళా

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ఆదివారం కనిగిరి అమరావతి గ్రౌండ్ నందు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో మెగాజాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మండలంలోని నిరుద్యోగ యువత జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జననీ చారిటబుల్ ట్రస్ట్ మాన్ పవర్ మేనేజ్మెంట్ సర్వీస్ సహకారంతో హీరో కంపెనీవారు నిర్వహిస్తున్న జాబ్ మేళాలో పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, బిటెక్ తదితర విద్యార్హతలు కలిగిన నిరుద్యోగ యువకులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఇంటర్వ్యూలో ఎంపికైన వెంటనే ఉద్యోగంలో చేర్చుకుంటారని నెలకు రూ. 20వేలు జీతం ఉంటుందని మండలంలోని నిరుద్యోగ యువత ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి కల్పిస్తున్న అవకాశాన్ని ఉపయోగించుకోవాలని బొబ్బూరి రమేష్, మన్నేపల్లి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.

## కొండపిలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం

కొండేపి,మేజర్‌న్యూస్: స్వచ్ఛఆంధ్ర - స్వర్ణాంధ్రకార్యక్రమంలో భాగంగా కొండపి గ్రామ పంచాయతీలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం నుండి ఆర్టిసి డిపో వరకు స్కూల్ పిల్లలతో భారీ ర్యాలీ నిర్వహించారు గ్రామ ప్రజలకు పరిశుభ్రతపై చైతన్యాన్ని కల్పించారు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి స్కూల్ విద్యార్థుల ద్వారా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. చేతులు శుభ్రపరచుట కార్యక్రమం నిర్వహించడం జరిగింది వ్యక్తిగత మరుగుదొడ్ల వాడకం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు ఈ కార్యక్రమంలో ఉప మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మాజీ ఏ యమ్ సి చైర్మన్ జి రామయ్య చౌదరి, సర్పంచ్ ఉప సర్పంచ్ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నాయకులు, సచివాలయ సిబ్బంది, వెలుగు ఏపిఎం గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## వీరాంజనేయస్వామికి మకరతోరణం ప్రధానం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ కుంట వీరాంజనేయ స్వామివారికి మకర తోరణం ప్రధానం చేశారు. శనివారం కుంటా వీరాంజనేయ స్వామి దేవస్థానం వద్ద శ్రీబత్తుల గురవయ్య ధర్మపత్ని. పద్మ శనివారం శ్రీ కుంట వీరాంజనేయస్వామి వారికి రూ. 15,000 విలువగల మకరతోరణాన్ని సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు అల్లూరి మనోజ్ శర్మ మాట్లాడుతూ స్వామి వారీ దేవాలయం ఎంతో పురాతనమైనదని శక్తివంతమని భక్తుల బాధలు తొలగించి వారి కోరికలు తీర్చేటువంటి కొంగు బంగారం అని తెలిపారు

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఇమ్మడి కాశీనాథ్





మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని శివాజినగర్ శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం నందు అన్నదాన కార్యక్రమాన్ని జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మార్కెట్ యార్డు చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, పిచ్చయ్య, శివ సింగ్, ఫణీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## వెలిగండ్లలలోఉచిత వైద్య శిబిరం

వెలిగండ్ల మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఆదివారం నాడు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కాజాసిద్దయ్య తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఎముకలు కీళ్లు నరములు కంటి సంబంధిత సాధారణ వ్యాధులకు ఉచితంగా డాక్టర్ పరీక్షలు చేస్తారని తెలిపారు. బిపి షుగర్ ఈసీజీ పరీక్షలు ఉచితంగా చేసి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని వారు తెలిపారు కనుక మండలంలోని ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

# సచివాలయాలను తనిఖీ చేసిన డిఎల్‌డిఓ




దర్శి మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామ సచివాలయాలని డివిల్డిఓ శ్రీనివాసరెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కనిగిరి డివిజన్ డి. ఎల్. డి. ఓ కె శ్రీనివాస రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో ఏ సుధాకర్ వెంకటాచలం పల్లి గ్రామసచివాలయం, చంద లూరు గ్రామ సచివాలయం రాజంపల్లి గ్రామ సచివాలయలు ఆకస్మిక తనిఖీ చేసి సచివాలయ సిబ్బంది హాజరు పట్టిక తనిఖీ చేశారు. హాజరు శాతం తక్కువ ఉన్న సచివాల సిబ్బందికి షోకాస్ నోటీసులు జారీ చేయవలసిందిగా ఎంపీడీవోకి సూచించారు. సచివాలయ సిబ్బందికి జి.ఎస్.డబ్ల్యూ ఎస్ సర్వేలపై తగు సూచనలు హెచ్చరికలు జారీ చేశారు. వి.ఓఎలకు, పంచాయతీ నుండి ఎల్. ఎస్. డి, జి.ఎస్ తేమ్ 05 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ మండల స్థాయి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో పీ కల్పన డిప్యూటీ ఎంపీడీవో ఏ సుధాకర్ ఏపిఎం షేక్ రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.

### మొక్కలతోనే సమాజ మనుగడ. సి.ఐ



మొక్కలతో సమాజం మనగాడు ఆధారపడి ఉందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎక్సైజ్ సీఐ కే శ్రీనివాసరావు కోరారు. జిల్లా ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు ప్రతి నెల 3వ శనివారమును స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టాలని ఇచ్చిన ప్రభుత్వ ఆదేశాల అమలులో భాగంగా దర్శి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ నందు స్వచ్ఛ ఆంధ్రస్వర్ణ ఆంధ్ర కార్యక్రమంను నిర్వహించారు. వ్యక్తిగత, సమాజ ఆరోగ్యం నినాదాన్ని పాటిస్తూ బహిరంగ మల విసర్జన, మూత్ర విసర్జన" వల్లకలిగే అనర్థాలను గురించి ర్యాలీ నిర్వహిం చారు. దీనిలో భాగంగా స్టేషన్ లోని రికార్డులను, ఫర్నిచర్‌ను, ఎక్సయిజ్ స్టేషన్ ఆవరణలోనీ పరిసరాలను పరిశుభ్రం చేశారు. హరితాంధ్ర ప్రదేశ్ సాధనలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. స్టేషన్ ఆవరణలోని చెత్తను వేరు చేసి ఒక చోట చేర్చి తగలబెట్టారు.

# భైరవకోనలో హైకోర్టు న్యాయమూర్తి సుజాత ప్రత్యేకపూజలు



సిఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రం భైరవకొనలో శనివారం రాష్ట్రఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి వి.సుజాత కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా న్యాయమూర్తి ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి అధ్వర్యంలో దేవస్థానం అర్చకుల బృందం వేదమంత్రాలతో న్యాయమూర్తి సుజాత కుటుంబసభ్యులకు దేవస్థానం వరకు పూర్ణకుంభం స్వాగతం పలికారు. అనంతరం శ్రీత్రిముఖ దుర్గభర్గులేశ్వరస్వామి కాల భైరవేశ్వరస్వామి నగరేశ్వరస్వామి ఇతర శివ లింగాలను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు న్యాయమూర్తి సుజాత కుటుంబసభ్యులు నిర్వహించారు. అనంతరం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వంశీకృష్ణారెడ్డి అధ్వర్యంలో దేవస్థానం నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు సూచనల మేరకు అర్చకుల బృందం వేదమంత్రోచ్ఛరణల మధ్య హైకోర్టు న్యాయమూర్తి సుజాత కుటుంబ సభ్యులను దేవ స్థానం శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భైరవకొన విశిష్టత గురించి న్యాయమూర్తి అర్చకులు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి వి.సుజాత కుటుంబసభ్యులు, కనిగిరి సివిల్ కోర్టుజడ్జి, న్యాయ వాదులు, తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్, కోర్టు సిబ్బంది, ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ గుంటి మడుగు వెంకటరామరాజు, ముప్పాళ్ల విక్రంరాజు, దేవస్థానం సిబ్బంది ఉన్నారు.

# సెయింట్ఆన్స్‌లో ముగిసిన ఆన్‌లైన్ యఫ్.డి.పి ప్రోగ్రామ్

వేటపాలెం, మేజర్‌న్యూస్:వేటపాలెం పరిధిలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఈనెల 10నుండి 15వరకు నిర్వహిస్తున్న అటల్ ఆన్‌లైన్ ఎఫ్.డి.పి ప్రోగ్రామ్ ఆన్‌లైన్ లో విజయవంతముగా ముగిసినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కర స్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు తెలిపారు. ఎఐసిటిఇ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ అకాడమి వారి ఆధ్వర్యములో ఆన్‌లైన్ ఫేకల్టి డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను 10నుండి 15 వరకు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీష్‌బాబు తెలిపారు. పోర్సనిక్ సైబర్ సెక్యూరిటి, కాన్‌సెప్ట్ రీసెర్చ్, ట్రెండ్స్ అండ్ ప్రాసెస్.చాలెంజెసెస్, పాలసి అండ్ కంప్లయెన్స్ కు సంబంధించి ఫేకల్టి డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ 6రోజుల పాటు ఆన్ లైన్‌లో నిర్వహించారని తెలిపారు. ఆన్‌లైన్ శిక్షణా కార్యక్రమములో అకడమిక్, ప్రొఫెసర్లు, ఇండిస్టి ప్రతినిధులు డాక్టర్ వి.నాగార్జునయాదవ్, సీనియర్ టెక్నికల్‌లీడ్, హెచ్.సి.యల్ టెక్నాలజీస్, హైదరాబాద్, బాబు సుబ్రమణ్యం, వైస్ ప్రెసిడెంట్, ఎంఫసిస్, బెంగళూరు, వినయ్ గుడిపూడి, సిగ హెల్త్ కేర్,చార్‌లోటి, యు.యస్.ఎ, నరేంద్ర బవిసెట్టి, అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ హెచ్,ఒ.డి,( ఐ.ఒ.టి) రామచంద్రా ఇంజినీరింగ్ కాలేజ్, ఏలూరు, ఈశ్వర ప్రసాద్ చుండూరు, రిటైర్డ్, అసిస్టేంట్ డైరక్టర్, సెంట్రల్ ఫోర్సెనిక్ లాబొరేటరి, కాశి విశ్వనాథ్, సీనియర్ డేటా ఇంజినీర్, ఎమిరేట్స్ యన్.బి.డి, దుబాయ్, డాక్టర్ సాయి సతీష్, ఇండియన్ సర్వర్స్, విజయవాడ, జి. సురేష్ కుమార్, లీడ్, అగ్లీ కోచ్, వెల్స్ ఫార్గో, హైదరాబాద్‌లు పాల్గొని సైబర్ సెక్యూరిటి,డిజిటల్ ఫోర్సెనిక్, సైబర్ క్రైమ్ అండ్ ఇన్‌వెస్టిగేషన్, ఫోర్సెనిక్ టూల్స్ అండ్ టెక్నిక్స్, మాల్‌వేర్ ఎనాలిసిస్, బ్లాక్ చైన్ అండ్ డిజిటల్ ఐడెంటిటి, సైబర్ లాస్ అండ్ లీగల్ ప్రేమ్ వర్క్, చాలెంజెస్, రీసెర్చ్ డైరక్షన్స్ అండ్ కేస్ స్టడి వంటి అంశాలకు సంబంధించి ఫేకల్టికి అవగాహన కల్పించి వారికి శిక్షణ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమమునకు డాక్టర్ ఇంద్రనీల్ శ్రీరాం, ప్రొఫెసర్ అండ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్, డిపార్ట్‌మెంట్ అఫ్ ఐ.ఒ.టి కన్వీనరుగా, డాక్టర్ వి.వి.ప్రవీణ్‌కుమార్, (అసోసియేట్ ప్రొఫెసర్) కోకన్వీనరుగా వ్యవహరించారని డాక్టర్ సి.సుబ్బారావు, డైరక్టర్ (అక్రిడిటేషన్స్) తెలిపారు. ఈ ఆన్ లైన్ శిక్షణా క్షార్యక్రమములో వివిధ కళాశాలలకు చెందిన 170 మందికి పైగా అధ్యాపకులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీగా పాస్టర్ ఇండ్ల కోటేశ్వరరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీగా పాస్టర్ ఇండ్ల కోటేశ్వరావు నియమితులైయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, కొండేపి ఇన్‌చార్జ డా. ఆదిమూలపు సురేష్‌కు, వైఎస్ఆర్ కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి పనిచేస్తామని కోటేశ్వరరావు పేర్కొన్నారు. నూతన పదవీ చేసిన కోటేశ్వరరావుకు అభిందనలు వెల్లువెత్తాయి.

## 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవనాడి : ప్రొ. డివిఆర్ మూర్తి



ఒంగోలు,మేజర్‌న్యూస్:ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో 'స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఉపన్యాసం చేస్తూ ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వర్ణాంధ్ర కార్యక్రమం ఎంతో విశిష్టమైనదని ప్రభుత్వ కార్యాలయంలోనూ ప్రవేటు సంస్థలలోనూ స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం జరుపుటవలన ఆ సంస్థలలో పనిచేస్తున్న సిబ్బందికి మానసిక ఉల్లాసము ఉత్సాహంతో పాటు సమాజం మీద మంచి దృక్పథం ఏర్పడుతుందని వాతావరణ కాపాడుతుందని ఇది ఒక మంచి వేదిక అని ఇది ఆంధ్రప్రదేశ్ జీవనాడి అని నిరంతర ప్రక్రియని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ డాక్టర్ హరిబాబు, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ నిర్మలమణి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్, అకడా మీకు డీన్ ప్రొఫెసర్ జి.రాజమోహన్ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ జి.సోమశేఖర్, ఆక్వాకల్చర్ డిపార్ట్మెంట్ అధ్యాపక సిబ్బంది అధ్యాపకేత్ర సిబ్బంది వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.